జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 150 | హైదరాబాద్, ఆగష్టు 13 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00





హైదరాబాద్: కొన్ని రోజుల నుంచి గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు చేస్తున్న నిరసనలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగొచ్చారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థులు చేస్తున్న ఆందోళనలను తెలంగాణ సర్కారు సృష్టికి తీసుకొస్తోంది. మరోవైపు ప్రతిపక్షాలు సైతం అభ్యర్థుల ఆందోళనకు మద్దతు ఇస్తూ పరీక్ష వాయిదా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ గ్రూప్-2 అభ్యర్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని పరీక్షల నిర్వహణపై టీఎస్‌పీఎస్సీ అధికారులతో చర్చించాలని సీఎస్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు సీఎస్‌కు సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. గ్రూప్- 2 పరీక్షలపై సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. లక్షలాది మంది అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు టీఎస్‌పీఎస్సీతో సంప్రదించి గ్రూప్-2 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారు. భవిష్యత్‌లో రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లు సక్రమంగా ఉండేలా చూడాలని సీఎం తెలిపారు. అర్హులైన వారందరికీ సన్నద్ధం కావడానికి తగిన సమయం లభిస్తుందని ఆయన ప్రధాన కార్యదర్శికి సూచించారు.

(మిగతా 2లో..)

## నరాలను పోగులుగా చేసి.. రక్తాన్ని రంగుగా మార్చే..

# నేతన్నలకు సలామ్

### మంత్రి కేటీఆర్



యాదాద్రి భువనగిరి : నరాలను పోగులుగా చేసి.. రక్తాన్ని రంగుగా మార్చి.. గుండెల్ని కండెలుగా చేసి.. చెమట చుక్కల్ని చీరలుగా మార్చి.. పేగుల్ని వస్త్రాలుగా అందించి.. మనషులకు నాగరికత అద్దిన నేత కార్మికులందరికీ హృదయపూర్వకంగా సలామ్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేనేత వారోత్సవాల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నేతన్నకు ప్రతీక మగ్గం అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు నేతన్నల కష్టాలు తెలుసు. నేతన్నల సంక్షేమం కోసం భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారు. చేనేత మిత్ర పేరుతో నూలు, రసాయనాల మీద 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. నేతన్నకు చేయూత పేరిట పొదుపు పథకం తీసుకొచ్చాం. రైతుబీమా తరహాలో నేతన్నకు బీమా తెచ్చాం. ఇవన్నీ కేసీఆర్ సీఎం కావడం వల్లే సాధ్యమైందని మంత్రి కేటీఆర్ అన్నారు. (మిగతా 2లో..)



## ఉప్పొంగి ప్రవహిస్తున్న బియాస్ నది..

మండి: హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజుల నుంచి ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బియాస్ నది ఉప్పొంగుతోంది. మండి జిల్లాలోని పాండో ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతున్నాయి. చండీఘడ్-మనాలి, చండీఘడ్-కులు హైవేలను మూసివేశారు. అక్కడ ఆ రహదారి వెంట కొండ చరియలు విరిగిపడుతున్నాయి. మండి-పండోహ్ మధ్య ట్రాఫిక్‌ని ఆపేశారు. కటౌలా మార్గంలో ఉన్న ప్రత్యామ్నాయ రూటును కూడా బ్లాక్ చేశారు. అక్కడ కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపిలేకుండా మండిలో వర్షం పడుతోంది. దీంతో స్థానికంగా జనజీవనం స్తంభించిపోయింది.

## పోరాట పంథాలో ముందుకు..

### 'డబుల్' ఇళ్లపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన కిషన్ రెడ్డి..





హైదరాబాద్, ఆగస్టు 12: తెలంగాణలో బీజేపీ మరింత స్పీడ్ పెంచుతోంది. పోరాట పంథాలో ముందుకు వెళ్లాలని భావిస్తోన్న కమలం పార్టీ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో సమరశంఖం పూరించింది. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించింది. ఇక.. బీజేపీ మహాధర్నాలో భవిష్యత్ కార్యచరణను ప్రకటించారు కిషన్‌రెడ్డి. ఇంతకీ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై కమలనాథుల కార్యాచరణ ఏంటి?.. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్?చేస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, బీజేపీ ప్రచార కమిటీ ఛైర్మన్?ఈటల రాజేందర్?సహా పలువురు జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా.. బీజేపీ మహాధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కేసీఆర్ పాలనలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పేపర్ల మీద ఉంటాయి తప్ప.. పేదలకు అందవని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్?ప్రభుత్వానికి పేదల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు కిషన్‌రెడ్డి.

## ఢిల్లీ సర్వీసుల బిల్లుకి రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ : ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే వివాదాస్పదమైన 'ఢిల్లీ సర్వీసుల బిల్లు' ఆమోదం పొందింది. తాజాగా ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. దీంతో ఢిల్లీ సర్వీసుల చట్టం (ఢిల్లీ సర్వీసెస్ యాక్ట్)గా అమల్లోకి వచ్చింది. దేశరాజధాని ఢిల్లీలో ఐఏఎస్‌లతో సహా, ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఎన్నికైన ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని ఈ ఏడాది మే నెలలో సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

(మిగతా 2లో..)

## అవిశ్వాస తీర్మానంలో ప్రతిపక్షాల కూటమి ఓటింగ్‌కి భయపడింది : మోడీ





న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో తనపై తెచ్చిన అవిశ్వాస తీర్మానంలో ఓటింగ్‌కి ప్రతిపక్షాల కూటమి (ఇండియా) భయపడిపోయిందని ప్రధాని నరేంద్రమోడీ విరుచుకుపడ్డారు. శనివారం పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న 'క్షేత్రీయ పంచాయతీ రాజ్ పరిషత్' సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మేము పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ఓడించాము. దేశంలో బిజెపిపై దుష్ప్రచారం చేసేవారికి తగిన సమాధానం ఇచ్చాము. ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటును మధ్యలోనే వదిలేసి వెళ్లారు. వాస్తవానికి నిజం ఏమిటంటే అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ప్రతిపక్షాలు భయపడ్డాయి. ఓటింగ్ జరిగి ఉంటే ఇండియా కూటమి బట్టబయలు అయ్యేది.' అని ఆయన అన్నారు.కాగా, కొన్నిరోజుల క్రితం హర్యానాలోని 'స్థానీయ స్వరాజ్' ప్రతినిధులతో సంభాషించే అవకాశం లభించింది. ఆ తర్వాత బెంగాల్‌లో 'క్షేత్రీయ పంచాయతీ రాజ్ పరిషత్' ప్రతినిధులతో మాట్లాడే అవకాశం లభించింది అని మోడీ అన్నారు. ఈ పంచాయతీరాజ్ సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు.


ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact
9441503772, 9000621111

TS Contact
9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV NEWS IS RIGHT


## మధ్యప్రదేశ్‌లో 50 శాతం కమిషన్: ప్రియాంక గాంధీ



భోపాల్ : మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోంది. కాంట్రాక్టర్ల నుంచి 50 శాతం కమిషన్ తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. ఈమేరకు ప్రియాంక శుక్రవారం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. 'కర్ణాటకలోని అవినీతి బిజెపి ప్రభుత్వం 40 శాతం కమిషన్ వసూలు చేసేది. మధ్యప్రదేశ్‌లోని బిజెపి 50 శాతం కమిషన్ వసూలు చేస్తూ.. తన అవినీతి రికార్డును తానే బద్దలుకొట్టుకుంది. 40 శాతం కమిషన్ ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దించారు. ఇప్పుడు మధ్యప్రదేశ్ ప్రజల 50 శాతం కమిషన్ ప్రభుత్వాన్ని కూడా రాబోయే ఎన్నికల్లో అధికారం నుండి తొలగిస్తారు' అని ప్రియాంక ట్వీట్ చేసింది. 50 శాతం కమిషన్ చెల్లించిన తర్వాతే చెల్లింపులు అందుతున్నాయని మధ్యప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టర్ల యూనియన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖను కూడా ప్రియాంక తన ట్వీట్‌కి జత చేసింది. అయితే సోషల్ మీడియాలో ప్రియాంక పోస్టుపై మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా మండిపడ్డారు. మధ్యప్రదేశ్‌లో అవినీతి జరిగిందని ప్రియాంక నిరూపించకపోతే.. ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మిశ్రా హెచ్చరించారు. అయితే బిజెపి ప్రభుత్వం అవినీతిమయమైందని, ఈ విషయాన్ని తమ పార్టీ నిరూపిస్తుందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మీడియా విభాగం ఛైర్మన్ కెకె మిశ్రా తెలిపారు.

## 19, 20 తేదీల్లో సీఎం కేసీఆర్ జిల్లాల పర్యటన..

హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేయనున్నారు. 19న మెదక్ జిల్లాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌తోపాటు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు.

# దళితున్ని చెట్టుకు కట్టేసి కొట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్, జాతీయ నాయకులు కేశవ్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు12 (ప్రజాపాలన,ప్రతినిధి) : మంచిర్యాల్ జిల్లా కోటపల్లి మండల్ సెట్ పెల్లి గ్రామములో అగ్రకుల అహంకారంతో దళితున్ని చెట్టుకు కట్టేసి కొట్టిన నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రావు మాదిగ శనివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేశవ్ రావు మాట్లాడుతూ కోటపల్లి మండలం సెట్ పెల్లి గ్రామానికి చెందిన దళిత రైతు దుర్గం బాపు, అదే గ్రామానికి చెందిన అగ్రకుల అహంకారి సూరం రామిరెడ్డి చేనులో ఎడ్లు మేశాయని కులం పేరుతో దూషిస్తూ ఇంట్లో నుండి బజారుకు ఈడ్చుకు వస్తు విచక్షణారహితంగా కొట్టాడన్నారు. అతని ఇంటి వద్దకు తీసుకెళ్లి నడి ఊర్లో అందరి ముందు మట్టుకు కట్టేసి దళితుల్ని కొట్టడం రాక్షతత్వానికి నిదర్శనం అన్నారు. అగ్రకుల అహంకారి సూరం రామిరెడ్డి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పి, దళిత కుల సంఘాల ఆధ్వర్యంలో బాధితుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేగుంట సాగర్, రేగుంట మహేష్, రామచంద్ర, అశోక్, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి తలపెట్టిన మహాధర్నాలో చేవెళ్ళ బిజెపి నేతలు



చేవెళ్ళ,ఆగస్టు 12(ప్రజాపాలన):పేదోడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదోడు పేదోడు కానీ మిగిలిపోతున్నారని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు చీర శ్రీనివాస్ యాదవ్, అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం లోని భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులుభారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తలపెట్టిన మహాధర్నకు బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నో ఏండ్లు గడిచిన పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చని ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదోడు పేదోడు కానీ మిగిలిపోతున్నాడని, అసమర్థ బిఆర్ఎస్ ప్రభుత్వాకి కాలం చెల్లిందని చేవెళ్ల బిజెపి నాయకులు అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణను కెసిఆర్ అసమర్థత పాలనలో రాష్ట్రం లక్షల కోట్లల్లో అప్పుల్లో కూడుకుపోయిందని మండిపడ్డారు.నీళ్ల నిధులు, నియామకాలు నినాదంతో సాధించుకున్న తెలంగాణ ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి కాలక్షేపం చేస్తున్నారని,కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు మోసపోతున్నారని చెప్పారు. ఈ యొక్క మహాధర్న నుంచి కెసిఆర్ పతనం మొదలవుతుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శర్వ లింగం, ఓబీసీ మండల నాయకులు సత్యం, బిజెపి మండల నాయకులు డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బండారి చంద్రశేఖర్ రెడ్డి, మండల ఐటీ సెల్ అధ్యక్షులు అభిషేక్ రెడ్డి, బీజేవైఎం నాయకులు నరేష్ యాదవ్, జై సింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు పెరుగు ఆత్మారాం, దుర్గం దినకర్ ల పుట్టినరోజు వేడుకలు



ఆసిఫాబాద్ జిల్లా (ప్రతినిధి సురేష్ చారి, ఆగస్టు12) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుగు ఆత్మారాం పుట్టినరోజు వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పుట్టినరోజు ఇదే రోజు కావడంతో ఇద్దరూ పుట్టినరోజు వేడుకలను జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆజ్మీర శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మరామ్ కు, దుర్గం దినకర్ లకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాడిబాపు, మహెూల్కర్ అశోక్, దుర్గం తిరుపతి, చాపిడి సురేష్, శ్యాం రావు, రాజ్ కుమార్, టీకానంద్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరికలు



బోనకల్, ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రం లో ఎస్సీ కాలనీలో వివిధ పార్టీల జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు సమక్షంలో 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనా బుద్ధిని సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సీ దళితవాడలో జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత వాడలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని, సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధి పనులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క దళితుడు మూడోసారి సీఎం కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలని, కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తన విద్య సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అత్యంత అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని చూసి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా అశేషంగా ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దానిలో భాగంగా శనివారం బోనకల్ మండల కేంద్రంలో 100 కుటుంబాలు చేరడం శుభ పరిమాణం అని పార్టీలో ఉన్న పాతవారు పార్టీలో చేరిన కొత్తవారు కలిసికట్టుగా పనిచేసి భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలవపేతం చేయాలని రానున్న మధిర అసెంబ్లీ ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసే నాయకుడు కావాలా, ఎక్కడో ఊళ్ళలో తిరిగి నాయకుడు కావాలా మీరే నిర్ణయించుకోవాలని వారిని కోరారు. మాజీ జెడ్పిటిసి కొండ కోరిక మేరకు గ్రామంలో మంచినీళ్ళ బావి దగ్గర నుండి వైకుంఠధామ వరకు సిసి రోడ్డు మంజూరు, ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణం కొరకు మంజూరు కోరగా దానికి జడ్పీ చైర్మన్ కమల్రాజు స్పందించి తప్పకుండా జిల్లా పరిషత్ నిధులనుండి సిసి రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని లింగాల కమల్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,మండల కార్యదర్శి వేమూరుగుల నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంగళ కనకయ్య, బీ ఆర్ఎస్ పార్టీ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపునేని సుధాకర్ రావు, బోనకల్ గ్రామ రైతు కన్వీనర్ మోర్ల నరసింహారావు, గ్రామ కార్యదర్శి తెల్లూరి రమేష్ , అంతోటి రవి ప్రసాద్ ,వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# అధికార పార్టీ నాయకుల కోసం ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్న మంత్రి మల్లారెడ్డి...

**నాగారం మున్సిపల్ వరద ముంపు బాధితుల ర్యాలీలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి...**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):అధికార పార్టీ నాయకుల కోసం ప్రజలను మంత్రి మల్లారెడ్డి ఇక్కట్ల పాలు చేస్తున్నారని,నాగారం మున్సిపల్ వరద ముంపు బాధితుల ర్యాలీలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ లో వరద ముంపుకు గురవుతున్న 22 కాలనీల అసోసియేషన్లు జేఏసీ గా ఏర్పడి శనివారం రోజున ప్రభుత్వానికి, మంత్రి మల్లారెడ్డి కి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న బిటిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మున్సిపల్ పరిధిలోని బి.ఎం.ఆర్ ఎంక్లేవ్ నుండి కాలనీల వాసులందరూ అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి కాలనీలలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి, మంత్రికి తమ నిరసనను తెలియజేశారు . ఈ ర్యాలీలో పాల్గొన్న హరి వర్ధన్ రెడ్డి గారు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూమంత్రి మల్లారెడ్డి కాలనీల ప్రజలకే కాకుండా ప్రభుత్వ ఖజానాకు కూడా నష్టం చేకూరుస్తున్నాడన్నారు,కేవలం 67 కోట్లతో నిర్మాణం పూర్తయ్యే వరద కాలువను సుమారు 80 కోట్ల రూపాయలను వెచ్చించి, అధికార పార్టీ నాయకుల భూములకు లబ్ది చేకూరేలా నిర్మిస్తున్నారని, తాము అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా మంత్రి వద్ద సమాధానం లేదని,22 కాలనీ ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం ఆపమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు 22 కాలనీల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# నేతన్నలకు సలామ్

(మొదటి పేజీ తరువాయి)

**పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు త్వర్వలోనే ఓపెన్..**

కనుముక్కులలో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు మూతబడ్డదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. నేతన్నలకు అక్కడ ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. వెంటనే పన్నెండున్నర కోట్లతో ప్రభుత్వమే కొనుగోలు చేసి, దాని తిరిగి తెరవబోతున్నాం. చేనేత మిత్ర ద్వారా నెలకు రూ. 3 వేల చొప్పున ప్రతి కార్మికుడికి వచ్చే నెల నుంచి మీ ఖాతాల్లో జమ చేయబోతున్నాం. నేతన్నకు బీమా అర్హతను 75 ఏండ్లకు పెంచామన్నారు. దీని వల్ల వేలాది మంది నేతన్నలకు లాభం జరగనుంది. నేతన్నకు చేయూత ద్వారా.. 26 వేల కుటుంబాలకు రూ. 96 కోట్లను మెచ్యూరిటీ పూర్తి కాకుండానే కరోనా కాలంలో ఇచ్చామని కేటీఆర్ గుర్తు చేశారు.

**రూ. 40 కోట్లతో చేనేత మగ్గం కార్యక్రమం అమలు..**

తెలంగాణ చేనేత హెల్త్ కార్డు ద్వారా ఓపీ సేవల కోసం రూ. 25 వేలు ఇస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. మగ్గాలు ఆధునీకరించుకోవాలి. గుంట మగ్గాల స్థానంలో ఫ్రేమ్ లూమ్స్ తీసుకొస్తున్నాం. దీన్ని రూ. 40 కోట్లతో చేనేత మగ్గం అనే కార్యక్రమం కింద తీసుకొచ్చాం. ఇవన్నీ మీ కోసం తెచ్చిన పథకాలు.. వాడుకుంటే మీకే లాభం. మగ్గాలు నేసే నేతన్నలకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. ఆ గుర్తింపు కార్డు ద్వారా.. పథకాల ప్రయోజనాలు పొందుతారు. గతంలో ఎవరైనా నేత కార్మికుడు చనిపోతే దహనసంస్కారాల నిమిత్తం టెస్కో నుంచి రూ. 5 వేలు అందించేవారు. కానీ ఇప్పుడు రూ. 25 వేలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాం. ఈ కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేయబోతున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

**మాది కోతల ప్రభుత్వం కాదు.. మాది చేతల, చేనేతల ప్రభుత్వం..**

మీ ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే బాధ్యత ఉంది అని కేటీఆర్ తెలిపారు. ఉప్పల్‌లో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తుంది. పోచంపల్లి చేనేత కళాకారులు భాగస్వాములై వినియోగించుకోవాలి. నేత కార్మికులను సంఘటితం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అండగా ఉంటుంది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు 22 ఎకరాల్లో ఉంది. దాన్ని బ్రహ్మాండంగా తయారు చేస్తాం. దాంట్లో వచ్చే లాభాలను మీ పోచంపల్లి మండలంలోని ప్రతి నేత కుటుంబానికి అందిస్తాం. ఆ ఓనర్‌షిప్‌ను మీకే అప్పజెప్తాం. వ్యవసాయం తర్వాత చేనేత రంగం అధిక మందికి ఉపాధి కల్పిస్తుంది. అగ్గిపెట్టె లో పట్టే చీరను నేసిన నైపుణ్యం ఉన్న నేతన్నలు మన తెలంగాణ నేతన్నలు. అందుకే మీ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది. మాది కోతల ప్రభుత్వం కాదు.. మాది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం. 2001లో భూదాన్ పోచంపల్లిలో నేతన్నలను కాపాడుకునే ప్రయత్నం చేశామని కేటీఆర్ వివరించారు.

# 16న కార్వేటి నగరం లో జాబ్ మేళా

కార్వేటినగరం (ప్రజాపాలన): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా నైపుణ్య భివృద్ధి సమస్త మేనేజర్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటిఐ లో పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ ) ఈనెల 16వ తేదీన మినీ జాబ్ మేళా అర్హులైన అభ్యర్థులకు తమ విద్యా అర్హత ధ్రువ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. జాబ్ మేళాలో టిసిఎల్, ఎ కార్డ్, ఉస్టిక్, వంటి కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. వీరి వెంట ఎంపీడీవో మోహన్ మురళి, అయితే ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇమ్మానియేలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చీరలు, దుస్తులు పంపిణీ..



ఏన్కూరు, ఆగస్టు 12 (ప్రజాపాలన న్యూస్):ఏన్కూర్ మండలం కొత్త మేడేపల్లి గ్రామ కోయ గిరిజన అడవి 60 కుటుంబాల స్థానిక ప్రజలకూ, మహిళలకూ,చిన్నారులకు నూతన వస్త్రముల,చాక్లెట్లు, మిఠాయిలు,బిస్కెట్స్, రొట్టెలు, అందించి రానున్న రోజుల్లో ప్రతి కుటుంబానికి దోమా తేర్లు,రగ్గులు,అందిస్తాము అంటూ వాగ్దానం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఇమ్మానియేలు మినిస్ట్రీస్ పాస్టర్ కే టి యు పి యఫ్ నీలం,విజయ రాజు, పి పవన్ పాల్, బ్రదర్స్ జేమివా,దీపక్, సాయి కుమార్,పవన్,ప్రవీన్, వర్ధన్,సోమా రాజ్, దేవా, భద్రయ్య ,మల్లా,దేవీ,భీమీ, ఉంగి,శుక్కి,దొక్రి,సంధ్యా, సైదమ్మ,మా రత్నమ్మ స్వాచ్ఛంద సేవా సొసైటీ,, నిర్వాహకులు ఇస్నపల్లీ శ్రీనివాస్,తదతరులు పాల్గోనీ యన్ జీవో సేవలను కొనియాడినారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ



శంకరపట్నం ఆగస్టు 12 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కేశవపట్నం బస్టాప్ లో 120 మంది వికలాంగులకు ఉచిత బస్సు పాసులను అందజేశారు. హుజురాబాద్ ఆర్ టి సి డిపో మేనేజర్ పి. ఆర్పిత మాట్లాడుతూ సమాజంలో ఇతరులకు సహాయం చేయాలన్న సామాజిక స్పృహ ప్రతి ఒక్కరిలో ఉండాలని, ఈ పాసులకు సొంత ఖర్చుతో రైస్ మిల్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తనకు ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గర్రెపెల్లి శంకర్ లింగం, తనకు ఓంకారం, పాలడుగుల బాబన్న, బస్సు పాస్ అధికారులు గుర్రం స్వామి, దేవేందర్ రెడ్డి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# దిగొచ్చిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఈ రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టీఎస్పీఎస్సీ చైర్మన్, సెక్రటరీలతో గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై సమగ్రంగా చర్చించి గ్రూప్- 2 పరీక్షలను నవంబర్‌కు వాయిదా వేసినట్లు తెలిపారు. కాగా.. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేస్తారా? లేదా? అనే అంశంపై ఈనెల 14న వివరణ తెలియజేయాలని టీఎస్పీఎస్సీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బయట జరుగుతున్న ఆందోళనలను తాము గమనిస్తున్నామని, అభ్యర్థులందరూ కోర్టుకు రాలేరని, ఒక్క అభ్యర్థి వచ్చినా న్యాయం చేయాల్సిందేనని, లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన వ్యవహారమైనందున ఎక్కువ సమయం ఇవ్వలేమని, ఈనెల 14న నిర్ణయం తెలియజేయాలని స్పష్టం చేసింది. ఈ నెల 16 వరకు సమయం ఇవ్వాలన్న టీఎస్పీఎస్సీ అభ్యర్థనను తోసిపుచ్చింది. గురుకుల, జేఎల్ పరీక్షలున్న నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని పేర్కొంటూ 150 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ పి. మాధవీదేవి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గిరిధర్‌రావు, న్యాయవాది బి. నర్సింగ్ వాదనలు వినిపించారు. గ్రూప్-2 పరీక్షలకు ఐదు లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, ఒక్క ఆగస్టు నెలలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే 21 పరీక్షలు జరుగుతున్నాయని, వాటిలో గురుకుల ఉపాధ్యాయులు, జేఎల్ పరీక్షలు కూడా ఉన్నాయని తెలిపారు.

# ఢిల్లీ సర్వీసుల బిల్లుకి రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ తీర్పు వచ్చిన మరుసటిరోజే అధికారుల బదిలీలు కేంద్రం నియంత్రణలో ఉండేలా మోడీ ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ ఆర్డినెన్స్‌పై ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది. పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశపెట్టినా.. వ్యతిరేకంగా ఓటు వేయమని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపక్షనేతల్ని కోరారు. వర్షాకాల సమావేశాల్లో ఆర్డినెన్స్ స్థానంలో ఢిల్లీ సర్వీసుల బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' వ్యతిరేకించింది. సభల్లో ప్రతిపక్షాల నిరసనల మధ్య ఈ బిల్లు ఆమోదం పొందింది. తాజాగా రాష్ట్రపతి సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఢిల్లీ సర్వీసుల బిల్లుతోపాటు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన, మరణాల నమోదు (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుకురాష్ట్రపతిఆమోదంతెలిపారు. దీంతోఇవికూడా చట్టంగా మారాయి.

## విస్తృతంగా దళిత సంక్షేమ సంఘం నాయకులు పర్యటన..



తల్లాడ, ఆగస్టు 12 (ప్రజా పాలన న్యూస్): సత్తుపల్లి నియోజక వర్గం కల్లూరు మండలం కల్లూరు ముస్లిం బజారు లో దళిత సంక్షేమ సంగం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ముస్లిం బజార్లో ప్రతి గడపగడపకు తిరుగుతూ నా ముస్లిం సోదరులు పడుతున్న బాధలను కళ్ళారా చూసి చలించిపోయారు 70 సంవత్సరాలు స్వతంత్ర భారతదేశంలో ముస్లింల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది సొంత ఇల్లు లేవు కిరాయి ఇళ్లల్లో ఉంటున్నారు. నా ముస్లిం సోదరులు అభివృద్ధి కోసం ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం లేదు. ప్రభుత్వము నిరుపేదలైన వీరికి ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వలేదు కనీసం ఇళ్ళ జాగ ఇవ్వలేదు మాకు ఇల్లు కావాలని నిరసన తెలియజేస్తే వారి మీద తప్పుడు కేసులు పెట్టి భయాందోళన గురి చేస్తున్నారని ఈ సందర్భంగా ఈయన మాట్లాడటం జరిగింది. నా ముస్లిం నా సోదరులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన దళిత సంక్షేమ సంఘం అండగా ఉంటుంది కేసులు కైనా అనకాడేది లేదు హక్కులు రిజర్వేషన్ సాధించుకునే వరకు విశ్రమించము నిద్రపోమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే నారపోగు దీప్తి దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, తల్లాడ మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు తుంగ రామకృష్ణ, బాజీ పర్వణ ఎస్.కె మౌలానా జిమ్మీ షరీఫ్ సలీం పాల్గొన్నారు.

## వాంకిడి లో కార్మికులకు కార్యాలయ స్థలం కేటాయించాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు12 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు కార్యాలయ స్థలం మంజూరు చేయాలని శనివారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఎమ్మెల్యే ఆత్రం సక్కు కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్థలం కొరకు హామీ ఇవ్వడాన్ని కార్మికుల సంఘం (సిఐటియు) హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, వాంకిడి మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు నాగుల రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంటనే స్పందించి వాంకిడి తహసిల్దార్ కు లెటర్ రాయడం జరిగిందని, కార్మికులకు మద్దతుగా సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ హాజరై విన్నవించడం జరిగిందని, కార్మికుల స్థలం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే నిధుల నుండి సేడ్ నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ హామీని నిలబెట్టుకోవాలని నిర్మాణ సంఘం కార్మికులు (సిఐటియు) విజ్ఞప్తి చేస్తుందని, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శు రాములు మేస్త్రి, బందు మేస్త్రి, సంజీవ్ మేస్త్రి, నానాజీ, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం



చేవెళ్ల ఆగస్టు 12, (ప్రజా పాలన ): విద్యార్థులు స్వచ్ఛమైన నీటిని తాగడం వలన రోగ నిరోధక బలపడి ఆరోగ్యంగా ఉంటారని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు.

చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని ఎస్సి, బీసీ, బాలికల వసతి గృహాల్లో రూ.100000 లక్ష రూపాయలతో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్షాకాలంలో కలుషితమైన నీరు తాగడం వల్ల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన నీరు తాగడం వలన వనిరోధక వ్యవస్థ బలపడుతుందని, విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూ కన్నగారి శ్రీకాంత్ రెడ్డి,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, %ూూజూ% డైరెక్టర్లు పాటి దామోదర్ రెడ్డి, పైన్ల మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ %ఇజజ% ఉపాధ్యక్షులు పెంటయ్య గౌడ్, చేవెళ్ల గ్రామ పట్టణ అధ్యక్షుడు బండారి వెంకట్ రెడ్డి, గుండాల రాముల, వార్డు సభ్యులు ఈర మొల్ల మల్లేష్, హౌసుల శోభ, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్గారి లక్ష్మారెడ్డి, బ్యాగరీ శ్రీనివాస్, బురాన్ సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్ ఆయా హాస్టల్ వార్డెన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

### జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి, డివైఎఫ్ఐ



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు12 (ప్రజాపాలన,ప్రతినిధి) : గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేసి, ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, వామపక్షాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి, మాట్లాడుతూ ఈనెల 29,30 తేదీలలో జరిగే గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేసి, 2 నెలల తర్వాత గ్రూప్ 2 పరీక్షను జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల బోర్డు పరీక్షలు ఈనెల 23 వరకు ఉండడంతో అభ్యర్థులు సన్నద్ధం అయ్యేందుకు సమయం లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రూప్ 2 సిలబస్ మారిందని దీంతో రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే గ్రూప్ 1 పేపర్ టి.ఎస్.పీ.ఎస్.సి, లీకేజీల వల్ల నిరుద్యోగ అభ్యర్థులు మానసికంగా గురయ్యారని, మళ్లీ ఈ పరీక్షలకు సమయం ఇవ్వకుండా నిర్వహిస్తే భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం వల్లే ఇలాంటి గందరగోళం ఎదురవుతున్నాయన్నారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడకుండా గ్రూప్ టు పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేసి, తదుపరి తేదీలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజ్ కుమార్, టీకానంద్, అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు,నిఖిల్,తిరుపతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, భూక్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి హరీష్ రావు



సంగారెడ్డి,ప్రజాపాలన ప్రతినిధి: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి కులవృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాల పంపిణీ, ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం మొదటి విడతలో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గానికి మూడువందల మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఏ గ్రామపంచాయతీకి వెళ్లినా గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా మారాయన్నారు. జూనియర్ పంచాయతీ సెక్రెటరీలను రెగ్యులరైజ్ చేస్తున్నామని, ఆర్టీసీ వాళ్లు ప్రభుత్వ ఉద్యోగులయ్యారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎనభైరెండు శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, ఒకప్పుడు నేను రాను బిడ్డ సర్కారు దవఖానకు అంటే, ఇప్పుడు పోదాం పద బిడ్డో సర్కారు దావఖానకు అంటున్నారని, ఆ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసిందన్నారు. సంక్షేమానికి మారుపేరు కేసీఆర్ అని, అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునే ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. రెగ్యులరైజ్ అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు, ఇండ్ల పట్టాలు పొందుతున్న లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పదిహేను మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ పత్రాలు, గంగారం సైదాపూర్ ,మారేపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు, బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు జంబో చెక్కును మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీజైపాల్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, జిల్లా అధికారులు, మాజీ సిడిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం బాపుపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి: చెన్నూరు కాంగ్రెస్ పార్టీ ఆశవాహ అభ్యర్థి దుర్గం భాస్కర్



మంచిర్యాల టౌన్, ఆగష్టు 12, ప్రజాపాలన : దుర్గం బాపు పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని చెన్నూరు కాంగ్రెస్ పార్టీ ఆశవాహ అభ్యర్థి దుర్గం భాస్కర్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు ఈ లాంటి దుర్మార్గపు సంఘటన జరిగింది ఏ యూపీ లోనో బీహార్ లోనో కాదు మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలం శంకరపూర్ లో అని, బంగారు తెలంగాణ కె సి ఆర్ దొర గడీల పాలనలో పెరిగిన నయా భూ స్వామ్య పెత్తందారీ తనానికి నిదర్శనం అని అన్నారు. .చేను లో ఎడ్లు పడ్డాయని తన చిక్కుడు తీగ తిన్నాయని దళితుడైన దుర్గం బాపు అనే రైతును సూరం రాం రెడ్డి పశువులాగా పశువులు కట్టేసే గుంజకు కట్టేసి నానా బూతులు తిట్టి కొట్టడంలో తన కుల ఆధిపత్య ధోరణి తప్ప మరోటి కాదు అన్నారు. అదే రాం రెడ్డి ఎడ్లు బాపు చేన్లో నో మరొక ఎస్ సి లేదా బి సి రైతు లేదా అదే కులానికి చెందిన రైతు చేన్లోనో పడితే రాం రెడ్డి ని అలాగే చేసే వారా అని ప్రశ్నించారు. దీని కోసమా దళితులు తెలంగాణ ఉద్యమం లో అగ్రభాగాన అత్యున్నత త్యాగాలు చేసి తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడి తెలంగాణ సాధించింది బంగారు తెలంగాణ పేరుతో దళితుడికి మనిషిగా విలువ లేని భ్రమల తెలంగాణ సమాజంలో మనం బతుకుతున్నాం అని అన్నారు. అందుకే ఈ తెలంగాణ మారాలి ఈ కే సి ఆర్ దొర గడీల నయా భూ స్వామ్య పాలన మారాలి, అందరికీ సమానత్వం మనిషిగా విలువ దొరికే సామాజిక తెలంగాణ రావాలని కోరారు. మన ఆలోచనలు మన పోరాటాలు సామాజిక తెలంగాణ వైపు అడుగులు వేయాలని నిందితుడికి శిక్ష పడే వరకు అతని కుటుంబానికీ అండగా నిలబడదాం అని పిలుపునిచ్చారు.

## నూతన రాజకీయ పార్టీకి అనుబంధంగా అత్యున్నత కమిటీ ఏర్పాటు...

### అన్ని కులాల నాయకులకు కమిటీలో స్థానం

### రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకునేది అత్యున్నత కమిటీనే

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ కి అనుబంధంగా ఇప్పటికే పలు విభాగాలలో కమిటీలను ఏర్పాటు చేయగా,రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకోవడానికి అత్యున్నత కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీ నిర్మాణంలో భాగంగాఏపీ రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకోవటానికి అత్యున్నత కమిటీని ఏర్పాటు చేస్తున్నామని,ఈ కమిటీలో కి ఒక్కొక్క కులం నుంచి అర్హులైన వారిని ఒకరిని తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రతీ కులం నుంచి అర్హులైన ( ఆశయం ఆర్థికం ఆలోచన) వారిని రికమెండ్ చేయవలసిందిగా వారి వారి కుల పెద్దలకు విజ్ఞప్తి చేశారు.ప్రతీ కులం వారికి చట్ట సభలలో అడుగు పెట్టే అవకాశం ఇవ్వడానికి ఈ కమిటీ దోహదపడుతుందని ఆయన తెలిపారు.

## బహుజన ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి



శంకరపట్నం ఆగస్టు 12 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజన ఆత్మగౌరవ సదస్సు చలో శంకరపట్నం కరపత్రాన్ని టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19న శంకరపట్నం మండలంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ లో నిర్వహించే బహుజన ఆత్మగౌర సదస్సుకు అధిక సంఖ్యలో దళిత బహుజనలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 13, ఆగష్టు 2023

# 'యస్, సెక్రటరీ' బాటలో ఢిల్లీ సర్కార్!

జాతీయ రాజధాని ప్రాంత క్లుప్తంగా ఢిల్లీ ప్రజలకు, ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని కలిగి ఉండే హక్కు ఉన్నది. 1992లో పార్లమెంటు వారి ఆకాంక్షను నెరవేర్చింది. ఢిల్లీకి ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో అధికరణ 239ఎఎను చేర్చింది. నాటి నుంచి నిర్ణీత కాల వ్యవధిలో ఢిల్లీ ఎన్‌సిటి ప్రభుత్వానికి ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. ఆ తరువాత వరుసగా మూడు ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది. బీజేపీ ముఖ్యమంత్రులు మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ (1993–98), కాంగ్రెస్ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ (1998 –2013) వివిధ లెఫ్టినెంట్ గవర్నర్ల (ఎల్‌జి)తో అధికరణ 239ఎఎ కింద కలిసి పనిచేయడంలో ఎటువంటి చిక్కులు, సమస్యల నెదుర్కోలేదు. కాంగ్రెస్, కొత్తగా ఏర్పడిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) లపై విజయం సాధించేందుకు ఢిల్లీకి పూర్తి స్థాయి రాష్ట్ర ప్రతిపత్తి కల్పిస్తామని 2013 శాసనసభ ఎన్నికలలో బీజేపీ హామీ ఇచ్చింది. అయితే ఢిల్లీ ప్రజలు దానికి అధికారమివ్వలేదు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వంపై నియంత్రణ సాధించేందుకు నిశ్చయించుకుంది. అధికరణ 239ఎఎకి బీజేపీ సర్కార్ చెప్పిన భాష్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. శాసన స్ఫూర్తితో నిర్ణయం తీసుకున్నది. దీంతో నిజమైన అధికారాలు అన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కాకుండా ప్రజలు ఎన్నుకున్న ఢిల్లీ ప్రభుత్వానికి దఖలయ్యాయి. బీజేపీ మరింత మొండి కేసింది. 'సర్వీసుల' (అంటే ప్రభుత్వాధికారులు)పై నియంత్రణ అధికారాలు అన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఉండాలనే వాదన ప్రారంభించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే 'సర్వీస్'లపై సంపూర్ణ నియంత్రణాధికారాలు ఉండాలనే తన అభిప్రాయాన్ని 2023 మే 11న సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఈ కొత్త తీర్పు వెలువడిన కొద్ది రోజులకే ఢిల్లీ 'సర్వీస్' లను తన నియంత్రణలోకి తీసుకునేందుకు కేంద్రం ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ఆ ఆర్డినెన్స్‌కు చట్ట ప్రతిపత్తి కల్పించేందుకే ఉభయ సభలలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారు. ఢిల్లీ బిల్లుపై చర్చ ఊహించిన విధంగానే జరిగింది. 'రాజ్యాంగ బద్ధత'కు ఒక పరిమిత అ ర్థాన్ని మాత్రమే బీజేపీ ఇచ్చింది. రాజ్యాంగ నిబంధనలలో దేనినీ ఆ బిల్లు ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది ఢిల్లీ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు వాదించాయి. తమ వాదనకు మద్దతుగా పలు ఆధారాలు చూపాయి. తుది మాటను సుప్రీంకోర్టు వివేకానికి వదిలివేయడమే మంచిది. అసలు ఢిల్లీ బిల్లుపై చర్చలో ముఖ్య అంశాలకు కాకుండా అప్రధాన విషయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని నేను గట్టిగా భావిస్తున్నాను. యుక్తమైన, అభిలషణీయమైన ప్రభుత్వ నమూనా ఏది? వివిధ దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వేర్వేరు విధాలుగా ఉన్నాయి. సైనిక నియంతృత్వం (ఆఫ్రికా దేశమైన నైజెర్ దీనికొక సరికొత్త ఉదాహరణ). ఏక పార్టీ నియంతృత్వం (చైనా), అధ్యక్ష తరహా ప్రభుత్వం (అమెరికా), అధ్యక్ష తరహా%--%పార్లమెంటరీ విధానాల సంయుక్త ప్రభుత్వం (ఫ్రాన్స్), బహుళ %--%పార్టీ ప్రభుత్వాలు (యూరోపియన్ దేశాలు) ఉన్నాయి. హంగరీలో ఎన్నిక ద్వారా అధికారంలోకి వచ్చిన నియంతృత్వ ప్రభుత్వమున్నది. సరే, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు బ్రిటన్ జన్మ స్థానమని మరి చెప్పనవసరం లేదు. ఇన్ని రకాల ప్రభుత్వ నమూనాలలో ఏది ఉత్తమమైనది? మన రాజ్యాంగ నిర్మాణ సభ సమగ్రంగా చర్చించింది. బ్రిటన్‌లో ఉన్న వెస్ట్ మినిస్టర్ నమూనా పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే ఉత్తమోత్తమమైనదని రాజ్యాంగ సభ స్పష్టంగా నిర్ణయించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులు ఏమిటి? ప్రజలు ఎన్నుకున్న చట్ట సభబీ పార్లమెంటులోని ప్రతీ సభ్యుడు ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఉండడంబీ ప్రధానమంత్రి (లేదా ముఖ్యమంత్రి) ఆధ్వర్యంలో ఒక మంత్రి మండలి ఉండడంబీ ఈ మంత్రి మండలి పార్లమెంటు (లేదా శాసనసభ)కు జవాబుదారీగా వ్యవహరించాలిబీ పార్లమెంటు సమస్తంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. రాజ్యాంగం సృష్టించిన సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలైన రాజ్యాంగ సంస్థలు ఉండాలి. అవసరాలనుబట్టి సివిల్ సర్వీస్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వం నియమించిన సివిల్ సర్వెంట్‌లు ఆ ప్రభుత్వంలోని మంత్రులకు జవాబుదారీగా ఉండాలి. ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో అధ్యక్షుడు లేదా గవర్నర్ పాత్ర ఏమిటి? ఈ పదవిలో ఉన్న అతడు లేదా ఆమె రాజ్య వ్యవస్థ అధినేత (హెడ్ ఆఫ్ స్టేట్ –హెచ్‌ఓఎస్). రాజ్యాంగం ద్వారా సంక్రమించిన లాంఛనప్రాయమైన అధికారానికి హెచ్‌ఓఎస్ ఒక ప్రతీక. అయితే నిజమైన అధికారాలు ఏవీ ఉండవు. అవన్నీ మంత్రిమండలి అధీనంలో ఉంటాయి. వాస్తవ అధికారాలు మంత్రిమండలికి ఉంటాయని, హెచ్‌ఓఎస్ కేవలం లాంఛనప్రాయ అధికారానికి చిహ్నం మాత్రమేనని రాజ్యాంగం చెప్పిందా? 'అవును' అనేదే ఈ ప్రశ్నకు సమాధానం. ఇది 'ఎయిడ్ అండ్ అడ్వైజ్' (సహాయపడడం, సలహా ఇవ్వడం) అన్న మూడు అద్భుత మాటల్లో నిహితమై ఉన్నది. రాజ్యాంగ న్యాయశాస్త్ర చరిత్రలో ఈ పదాలకు ఒక ప్రత్యేక అర్థం ఉన్నది. సహాయపడడం అంటే మరొక వ్యక్తి తోడ్పాటును ఆశించడం, తీసుకోవడం కాదుబీ సలహా ఇవ్వడం అంటే అడిగిన, అడగని వారికి సరైన మాట చెప్పడం కాదు, సముచిత సూచన చేయడం కాదు. 'సహాయపడడం, సలహా ఇవ్వడం' అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక స్వభావం. ఈ అద్భుత మాటలు రాజ్యాంగ అధికరణలు 74, 163, 239ఎఎలలో ఉన్నాయి. ప్రధానమంత్రి, రాష్ట్రపతిబీ ముఖ్యమంత్రి, గవర్నర్‌బీ ఢిల్లీ ముఖ్యమంత్రి, లెఫ్టినెంట్ గవర్నర్‌ల పాత్రను నిర్వచించి, విధులను నిర్దేశించే అధికరణలవి. 'సహాయపడడం, సలహా ఇవ్వడం' అనే మాటల అర్థాన్ని వివరిస్తూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇలా చెప్పారు: 'రాష్ట్రపతి మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా ఏమీ చేయలేడుబీ మంత్రిమండలి సలహా లేకుండా ఏమీ చేయలేడు'. జస్టిస్ కృష్ణయ్యర్ కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు: 'కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మినహా రాష్ట్రపతి, గవర్నర్ తమ లాంఛనప్రాయ రాజ్యాంగ విహిత అధికారాలను మంత్రి మండలి సలహాపై, ఆ సలహాకు అనుగుణంగా నియోగించాలి'. గత వారం పార్లమెంటు ఆమోదించిన ఢిల్లీ సర్వీస్ బిల్లు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తలకిందులు చేసిందని చెప్పక తప్పదు. కొత్త చట్టం ప్రకారం ముగ్గురు సభ్యులతో సివిల్ సర్వీస్ అథారిటీ ఏర్పాటవుతుంది. ఇందులో ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హెూం శాఖ కార్యదర్శి (చివరి ఇద్దరినీ లెఫ్టినెంట్ గవర్నర్ నియమిస్తారు) సభ్యులుగా ఉంటారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సంబంధించిన వ్యవహారాలన్నీ ఈ అథారిటీ నియంత్రణలోనే ఉంటాయి. హెూం శాఖ కార్యదర్శి సమావేశాలను నిర్వహిస్తారు. ముగ్గురు సభ్యులలో ఏ ఇద్దరు హాజరయినా సమావేశ నిర్వహణకు కావలసిన సభ్యుల సంఖ్య ఉన్నట్టే. మెజారిటీ సభ్యుల ఆమోదంతో నిర్ణయాలు తీసుకుంటారు. ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాలను సైతం తిరస్కరించే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్నది. ఈ ప్రక్రియ అనివార్య పర్యవసానమేమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# ఉపాధ్యాయునితోనే ఉత్తమ బోధనాభ్యాసన

పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్ ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణన లోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి. విద్యారంగంలో సాంకేతికత కోవిడ్ కాలంలో విస్తృతంగా ఉపయోగించబడింది. ఆ సమయంలో విద్యారంగం దెబ్బతినకుండా డిజిటల్ విధానం ఆదుకుంది. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులో లేక కోట్లాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు మెరుగుపడ్డాక కూడా సాంకేతికతను ఉపయోగించడం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో 14 దేశాలలో చదువులపై సాంకేతిక రంగ ప్రభావాన్ని అధ్యయనం చేసిన యునెస్కో ఇటీవల 'గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్–2023'ను విడుదల చేసింది. ఈ సందర్భంగా యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రే అజూలే స్పందిస్తూ– ఏ సాంకేతిక సాధనం కూడా ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు. విద్యార్థుల అభ్యసనానికి సాంకేతిక సాధనాలు అదనపు వనరులుగా మాత్రమే ఉండాలి. అది విద్యాభ్యసన మెరుగుదలకు ఉపయోగపడేలా ఉండాలి. నేటి తరం విద్యార్థికి సాంకేతికత లేకపోయినప్పటికీ జీవించడమెలాగో నేర్పించాలి–అని కోరారు. ఈ అధ్యయనంలో వచ్చిన ఫలితాల ఆధారంగా భవిష్యత్ విద్యా ప్రణాళికలను ప్రకటించాలని ప్రపంచ దేశాలలోని విద్యారంగ నిపుణులు, విద్యా ప్రణాళికా రచయితలను కోరారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా విద్యాబోధన వలన లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. విద్యార్థి కేంద్రంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి. డిజిటల్ పరికరాల అతి వినియోగం వలన విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకుని అతిగా స్పందించడం పెరిగింది. డేటా సురక్షితం కాకపోవడంతో సైబర్ నేరాలు పెరిగాయి. విద్యార్థులలో ఏకాగ్రత, స్థిరంగా ఆలోచించే తత్వం దెబ్బ తింటుంది. విద్యార్థులలో డిజిటల్ అసమానతలు పెరిగిపోతున్నాయి. డిజిటల్ విద్యా వనరులు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. 31 శాతం మందికి కనీసం డిజిటల్ విద్య అందుబాటులో లేదు. విద్యార్థి–ఉపాధ్యాయుల మధ్య ఉండాల్సిన కనీస కమ్యూనికేషన్ కూడా దిగజారిపోతుంది. దీనిని నిలువరించని పక్షంలో భవిష్యత్తులో అతిగా సాంకేతికతను ఉపయోగించే విద్యార్థి, సృజనాత్మక ఆలోచనలు కోల్పోయి, నిత్య జీవితంలో యాంత్రికంగా మారిపోయే దుస్థితి ఉంది...అంటూ యునెస్కో నివేదిక పలు హెచ్చరికలు కూడా చేసింది. యునెస్కో నివేదిక కొన్ని సిఫార్సులను సైతం చేసింది– ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకునే సందర్భంలో వాణిజ్య ప్రయోజనాలతో పాటు సామాజిక లాభాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. స్వల్పకాలిక ప్రయోజనాల కంటే, దీర్ఘకాలిక నష్టాలను లెక్కవేయాలి. డిజిటల్ విధానాన్ని ఉపయోగించే సందర్భంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల వ్యక్తిగత డేటా గోప్యత, భద్రతకు చట్టాలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయకుండా జాగ్రత్త పడాలి.



విద్యారంగంలో సాంకేతికతను విద్యార్థుల అభ్యసన మెరుగుపడేందుకు ఉపయోగించాలి. ఉపాధ్యాయులకు డిజిటల్ సాంకేతికత సహకారిగా మాత్రమే ఉండాలి. ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయంగా మారకుండా జాగ్రత్తపడాలి. తరగతిలో స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించివేయాలని సూచించింది.

**బోధనలో సాంకేతిక సరైనదేనా ?**

డిజిటల్ విద్యా విధానం వలన చదువులు మెరుగు పడ్డాయని చెప్పడానికి నేటికీ బలమైన అధ్యయనం లేదు. విద్యార్థులలో ఆలోచనాశక్తిని కట్టడి చేసే విధానంగా సాంకేతికత నిలుస్తుంది. సృజనాత్మకతను కోల్పోయేట్టు చేస్తుంది. లెర్నింగ్ బై డూయింగ్‌కు ఇది పూర్తి విరుద్ధం.

**అందరికీ సమానంగా అందుతుందా ?**

డిజిటల్ సాంకేతిక పరికరాలు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. పైగా ఇవి ప్రతి 36 నెలలకు అప్‌గ్రేడ్ కావడమో లేదా కొత్తవి రావడమో జరుగుతుంది. ఈ క్రమంలో డిజిటల్ విద్య కొందరికే అందుబాటులో ఉంటున్న సంగతి కోవిడ్–19 కాలంలో మన అనుభవంలోకి వచ్చిందే.

**డిజిటల్ విద్యా విధానంలో బోధనాభ్యసనాన్ని కొలవగలమా ?**

సాంకేతిక రంగంలో అభ్యాస ప్రక్రియ (లెర్నింగ్ ప్రాసెస్) ఒకవైపు నుంచే ఉంటుంది. రెండవ వైపు స్తబ్దుగా ఉండటం వలన లెర్నింగ్ ప్రాసెస్‌ను సాంకేతిక పరంగానే అంచనా వేయగలం. అంతేగానీ పూర్తి స్థాయి అంచనా వేయలేం. నాణ్యతను అంచనా వేయలేం.

**సుదీర్ఘకాలం నిలబడగలిగేనా ?**

విద్యా రంగంలో సాంకేతికతను ఉపయోగించడం వలన విద్యాభ్యసనం సుదీర్ఘకాలం నిలబడుతుందని చెప్పగలిగే అధ్యయనాలు నేటికీ అందుబాటులో లేవు. సాంకేతికతో వ్యక్తిగత వెసులుబాటు బాగున్నా సామాజికంగా అది కలిగించే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విద్యావిధాన నిర్ణయాలు తీసుకోవాలని యునెస్కో నివేదిక ప్రపంచ దేశాలకు సూచించింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్–2023 సూచనలను తక్షణమే అమలు చేయడానికి ఫ్రాన్స్, ఫిన్లాండ్, నెదర్లాండ్స్ దేశాలు అంగీకరించడం మంచి పరిణామంగా చెప్పవచ్చు. చైనాలో ఇప్పటికే బోధనలో సాంకేతికతను 30 శాతం మించకుండా కట్టడి చేయడం జరిగింది. మిగిలిన ప్రపంచ దేశాలు ఆ దిశగా ముందడుగు వేస్తాయని ఆశిద్దాం. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా విద్యారంగంలో సాంకేతికత బోధన మెరుగుదలకు మాత్రమే ఉపయోగపడాలి. దీనితోపాటు ఆన్‌లైన్ విద్య అనేది బోధనలో అభ్యసనలో అదనపు వనరుగా వుండాలి. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సాంకేతికతకు పెద్ద పీట వేయడం చూస్తున్నాం. దీనికంటే రెండు సంవత్సరాల ముందు నుంచే యాప్‌ల పేరుతో నిరంతరం పాఠశాల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమాచార సేకరణ జరుగుతున్నది. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు, విద్యార్థుల మార్కుల నమోదు చేయాల్సి వుంటోంది. ఇవిగాక పాఠశాలలో టాయిలెట్లు, గుడ్డు, చిక్కీ, బియ్యం వంటి నిరంతర రోజువారీ అంశాలను ఉపాధ్యాయులే నమోదు చేయాల్సి వస్తున్నది. వీటివలన ప్రాథమిక పాఠశాలల్లో విలువైన బోధనా సమయాన్ని కోల్పోతున్నాం. మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు టోఫెల్ ప్రోగ్రామ్, అదే విధంగా ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)ను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అమలుకు తెచ్చారు. దేశం మొత్తం మీద పాఠశాలల్లో 25,000 ఐఎఫ్‌పిలు వాడుకలో వున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 15,694 పాఠశాలల్లోని 30,230 క్లాస్‌రూములకు ఐఎఫ్‌పిలను అందించారు. అదే విధంగా 3, 4, 5 తరగతులకు స్మార్ట్ టీవీలు అందించారు. ఎ.పి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ ఐఎఫ్‌పిల వినియోగానికి సంబంధించి రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికి జులై మొదటి వారంలో రెండు రోజుల పాటు అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఐఎఫ్‌పిలకు బైజూస్ కంటెంట్‌ను జోడించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలని శిక్షణా సమయంలో చెప్పారు. తరగతి గదిలో ఐఎఫ్‌పిల ద్వారా బోధన వల్ల ఉపాధ్యాయులు పాసివ్‌గా ఉండ్డే పరిస్థితి ఏర్పడుతుంది. రోజులో ఎక్కువ భాగం ఐఎఫ్‌పిలను విద్యార్థి చూడటం వలన మొదట్లో ఉన్న ఇంట్రెస్ట్ క్రమేపీ తరుగుతుంది. దీనికి తోడు కొంతమంది ఉపాధ్యాయులు టెక్నాలజీ సమర్ధవంతంగా ఉపయోగించలేక పోవచ్చు. విద్యార్థులు అతిగా స్క్రీన్‌లను చూడటం వలన కంటి సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుంది. గత అయిదు సంవత్సరాలుగా ఒక డిఎస్‌సి నోటిఫికేషన్ వేయలేదు. పైగా ప్రభుత్వం జీవో 117 ద్వారా పాఠశాలల విలీనం చేసింది. దీనివలన రాష్ట్రంలోని 3 జిల్లాలలో తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా వున్నట్టు కన్పించసాగాయి.

నాణ్యమైన ఉపాధ్యాయుల నియామకం చేయకుండా ఉన్నత పాఠశాలల్లో టిపిఆర్‌ను పెంచి ఉపాధ్యాయులపై తీవ్రమైన భారం పెంచడం, పర్యవేక్షణలతో ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం విద్యా రంగానికి మంచిది కాదు. పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి.

# అన్నీ గుప్పిట్లోకే..!

ఢిల్లీ సేవల చట్టం పేరిట ఆ తీర్పును, దాని స్ఫూర్తినీ విచ్ఛిన్నం చేసి ఢిల్లీ ప్రజలకూ, సమాఖ్య విధానానికి అన్యాయం చేసినవారు, ఎన్నికల సంఘం విషయంలో సుప్రీం తీర్పును గౌరవిస్తారనుకోవడం భ్రమ. స్వతంత్ర వ్యవస్థలుగా ఉండాల్సిన వాటిని రాజకీయ ఆయుధాలుగా మార్చేస్తున్నవారు రాష్ట్రపతి నుంచి శాసనమండలి వరకూ ప్రతీ ఎన్నికనూ నిర్ణయించే, పర్యవేక్షించే ఒక రాజ్యాంగ వ్యవస్థను దానిమానాన సర్వస్వతంత్రంగా వదిలేస్తారా? రాజ్యాంగ నిర్మాతలకు రాబోయే ప్రమాదం ఎందుకు తెలియలేదో ఊహకు అందదు కానీ, ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకాలు, ప్రక్రియలకు సంబంధించి రాజ్యాగంలో దిశానిర్దేశం లేకపోయింది. ఈ దేశానికి నిరంతరం నీతిమంతులు, రాజనీతిజ్ఞులే ప్రధానులవుతారని రాజ్యాంగకర్తలు భ్రమపడినట్టుంది. అందుకే కాబోలు, ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గం సలహా మేరకు రాష్ట్రపతి ఈ నియమకాలు చేస్తారని 342వ అధికరణ ఓ మాట చెప్పి వదిలేసింది. పార్లమెంటు ఓ చట్టం చేసుకోవచ్చునని మాటమాత్రంగా సూచించినా ఆ దిశగా ప్రయత్నించేంత ఔదార్యం మన పాలకులకు లేకపోగా, సదరు అధికరణ కల్పించిన వెసులుబాటుతో అధికారపక్షమే నచ్చినవారిని నియమించుకుంటూ వస్తున్నది. ఈ కారణంగానే వీరి నియమకాలు, అర్హతలు ఇత్యాది అంశాలను సవాలు చేస్తూ, మొత్తంగా ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై మార్చిలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య ప్రియులకు ఎంతో సంతోషం కలిగించింది. మాజీ ఎన్నికల కమిషనర్లు కూడా తీర్పును స్వాగతించారు, మంచిని మెచ్చుకున్నారు. నియామకం నుంచి నిర్వహణ వరకూ అంతా కార్యనిర్వాహక వర్గం చేతుల్లోనే ఉన్నప్పుడు కమిషనర్లు స్వతంత్రంగా, అవసరమైన సందర్భాల్లో దృఢంగా వ్యవహరించలేని స్థితి ఉంటుంది కనుక, ఆ విధానంలో మార్పురావాలన్నది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం. రాజకీయపార్టీలు కమిషనర్ల నియామకాన్ని అనుమానించడం, వారి నిర్ణయాలను విమర్శించడం అనాదిగా ఉన్నదే. కమిషనర్ల నియామకాల్లో చీఫ్ జస్టిస్ పాత్ర ఉండాలని అద్వానీ అన్నది కూడా అందుకే. ఎన్నికలు స్వేచ్ఛగా స్వతంత్రంగా జరిగినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యానికి గౌరవం, విలువ చేకూరుతాయి. అలా జరగాలన్నా, జరిగాయన్న నమ్మకం ప్రజలకు, రాజకీయపార్టీలకు కలగాలన్నా కమిషనర్ల నియామకంలో అధికారపక్షం పాత్ర పరిమితంగా ఉండాలి. అధికారపక్షం నుంచి ప్రధానమంత్రి, విపక్షం నుంచి దాని నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కలిసి కూచొని చేపట్టే నియామకాలు కనీసం గతంతో పోల్చినా అర్హత, నైపుణ్యం, రాజకీయ తటస్థత ఇత్యాది విషయాల్లో మరింత ఉన్నతంగా ఉంటాయి కనుకనే సుప్రీంకోర్టు ఆ దిశగా ఓ ప్రయత్నం చేసింది. ఆ తీర్పులోని సదాశయాన్ని నెరవేర్చేందుకు వీసమెత్తు ప్రయత్నించకుండా, తీర్పు స్ఫూర్తిని వమ్ముచేయడమే విషాదం. సాధ్యమైనంత వేగంగా చట్టం చేయండన్న కోర్టు మాటతో రాబోతున్న ఈ చట్టంలో చీఫ్ జస్టిస్ స్థానాన్ని ప్రధాని నియమించే ఓ మంత్రితో భర్తీ చేయడం నియమకాలను చట్టబద్ధంగా అపహాస్యం చేయడమే. సెర్చి కమిటీలో ఉన్న ముగ్గురు కేంద్రప్రభుత్వ అధికారులు ఐదుగురు అభ్యర్థుల పేర్లను సూచిస్తే ప్రధాని నాయకత్వంలోని సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది. కేంద్రకార్యదర్శికి సమానస్థాయివారు పదవులకు అర్హులన్న నియమాన్ని అటుంచితే, సౌశీల్యం, సమగ్రత, ఎన్నికల పరిజ్ఞానం అనే అంశాలను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారో తెలియదు, అవి ప్రధాని విజ్ఞతకు సంబంధించిన అంశాలని అర్థం. ప్రస్తుత పరిస్థితి మాదిరిగా లోక్‌సభలో గుర్తింపు పొందిన విపక్షనాయకుడంటూ ఎవరూ లేకపోతే, అతిపెద్ద విపక్షపార్టీ నాయకుడికి సెలక్షన్ కమిటీలో స్థానం ఉంటుది నిజమే. కానీ, సెలక్షన్ కమిటీలో ఒక స్థానం భర్తీకానంత మాత్రాన (అంటే, విపక్షనాయకుడు లేకున్నా) నామినేట్ చేసిన పోస్టులో అర్హతల లోటున్నా (అంటే, కేంద్రమంత్రి కాకున్నా) ఈ నియామకాలు చెల్లుతాయన్న సడలింపులు ఎందుకో తెలియదు. పైగా సెర్చి కమిటీ సూచించిన ఐదుపేర్లకు ఆవల ఉన్నవారిని కూడా ఎంపిక చేసుకొనే అధికారం సెలక్షన్ కమిటీకి ఉన్నదట.

# వేడెక్కుతున్న నియోజకవర్గం

## ఎన్నికల సమరంలోకి వెళ్లిన రాజకీయ పార్టీలు




మధిర రూరల్ ఆగస్టు 12 ప్రజా పాలన ప్రతినిధి మధిర నియోజకవర్గం నేపథ్యంపోరాటాల గడ్డ, రాజకీయ చైతన్యం కలిగిన మధిర నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో మధిర నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజాపాలన ప్రతినిధి ప్రత్యేక కథనాలు మధిర నుండి ప్రాధనిత్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేతగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర సైతం పూర్తి చేశారు. పాదయాత్ర అనంతరం తొలిసారిగా మధిరకు వచ్చిన భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ మరోసారి అధికార పార్టీ నుండి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ హోదాలో నియోజకవర్గంలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో నిర్వహిసన్తూ ప్రజల వద్దకు చేరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులుగా నియామకమైన మధిర టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు సంసిద్ధమవుతున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. 1952లో మధిర నియోజకవర్గం 84 గ్రామాలతో కలిసి ఏర్పడింది. మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా తల్లాడ మండలాలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో మధిర నియోజకవర్గ నుండి వైరా తల్లాడ మండలాలు వేరు కాగా, కొత్తగా చింతకాని ముదిగొండ మండలాలు చేరాయి. కోట్లాది రూపాయలతో అభివృద్ధిమధిర పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నారు. 5.70 కోట్ల రూపాయలతో ట్యాంకుబండ నిర్మాణ పనులు, 4.50 కోట్ల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవాలు చేశారు. మూడు కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోర్టు నూతన భవనాల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 30 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి నియోజకవర్గంలో పరవళ్లు తొక్కుతున్న మూడు నదులు నియోజకవర్గంలో మున్నేరు, వైరా నది, కట్టలేరు మూడు నదులు ప్రవహిస్తున్నాయి. మున్నేరుపై పండ్రేగిపల్లి ప్రాజెక్టు, వైరానదిపై జాలిముడి ప్రాజెక్టు కట్టలేరుపై కట్టలేరు ప్రాజెక్టులతెలంగాణ తిరుపతిగా జమలాపురం నియోజక వర్గంలోని ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచింది. అదేవిధంగా చిన్న కాశిగా మధిర మృత్యుంజయ స్వామి ఆలయానికి పేరు ఉందినియోజకవర్గంలో మొత్తం ఓటర్లుమధిర నియోజకవర్గంలోని ముదిగొండ, చింతకాని, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం 2,09,945 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,02,2 41 మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,07,698 ఉన్నారు. ఇతరులు ఆరుగురున్నారు. మధిరలో మాదిగ సామాజిక వర్గానికి అత్యధిక ఓట్లుమధిర నియోజకవర్గంలో దాదాపు నలభై వేల పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పోటీ చేయడంతో 25వేల ఓట్లు వచ్చాయి ఆ తర్వాత 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మందకృష్ణ మాదిగ పోటీ చేస్తే 22 వేలు ఓట్లు వచ్చాయి. భట్టి కమల్ రాజు మధ్య హోరాహోరీ పోరుపునర్విజన్లో 2009లొ మధిర నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా సిపిఐ టిడిపి మద్దతు సిపిఎం నుండి లింగాల కమల్ రాజ్ పోటీ చేశారు. అప్పుడు 1400 ఓట్లు తేడాతో కమల్ రాజు భట్టి చేతిలో ఓడిపోయారు. అప్పటివరకు సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్న కట్టా వెంకట నరసయ్య సిపిఎం పార్టీకి రాజీనామా చేయటంతో ఎన్నికల్లో కమల్ రాజు ఓడిపోయారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 లొ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా వైయుస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మరోసారి సిపిఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన కమల్ రాజు 12 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆఎన్నికల్లో మధిరలో ఫ్యాన్ గుర్తు ఉండటం వల్ల కమల్ రాజ్ కి ఓటమి తప్పలేదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నరసింహులు పోటీ చేసి మూడో స్థానానికి వెళ్లారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొమ్మెర రామ్మూర్తికి కేవలం 1200 ఓట్లు మాత్రమే వచ్చాయి. 2018లో ఎన్నికల్లో మూడోసారి తెలుగుదేశం మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా భట్టి విక్రమార్క బరిలోకి దిగారు. టిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి కమల్ రాజ్ పోటీ చేయగా మూడువేల నాలుగువందల ఓట్ల తేడాతో మళ్ళీ ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో సిపిఎం బిఎల్ఎఫ్ అభ్యర్థిని రంగంలోకి దింపడంతో కమల్ రాజుకు ఓటమి తప్పలేదు. బిఎల్ఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కోటా రాంబాబుకి 22 వేలు ఓట్లు వచ్చాయి. రిజర్వేషన్ అయిన తర్వాత మూడుసార్లు మల్లు భట్టి విక్రమార్క కమల్ రాజు మధ్య పోరు హోరాహోరిగా కొనసాగింది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి బరిలోకి దిగబోతున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు కమల్ రాజుకే టికెట్ కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈసారి మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీదే విజయం అని ఆ పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ పాలనలో మధిర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఆ పార్టీ అమలు చేస్తున్న రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, సామాజిక పెన్షన్లు, గెలిపిస్తాయని ఆశతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క నాలుగో సారి సునయనంగా విజయం సాధిస్తారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, రుణమాఫీ చేయలేదని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వటం లేదని, దళిత బంధు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు ఇవ్వటం లేదని దీనిపై ఆ పార్టీ పట్ల ప్రజల ఆగ్రహంగా ఉన్నారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. అంతే కాకుండా అధికార పార్టీకి చెందిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్లో చేరటం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని, భట్టి విజయం నల్లేరు మీద నడికేనని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. మధిర నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు వివరాలుమధిర నియోజక వర్గానికి తొలిసారిగా 1952 లో ఎన్నికలు జరగగా, ఒక ఉప ఎన్నికలతో పాటు 16 సార్లు మధిర నియోజకవర్గం ఎన్నికలు జరిగాయి. 1952లో కొండబోలు వెంకయ్య. పిడియఫ్1957 బొమ్మ కంటి సత్యనారాయణ. (కాంగ్రెస్)1962 లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్)1967లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్) 1972లో దుగ్గినేని వెంకట్రావమ్మ (కాంగ్రెస్)1978లో బండారు ప్రసాదరావు (కాంగ్రెస్ ఐ) .1983 లో శీలం సిద్ధారెడ్డి (కాంగ్రెస్). 1985లో బోడెపుడి వెంకటేశ్వరరావు (సిపిఎం) 1989లో బోడెపుడి వెంకటేశ్వర రావు (సిపిఎం) 1994లో బోడెపుడి వెంకటేశ్వరరావు సిపిఎం1998లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం) 1999 కొండబాల కోటేశ్వరావు (టిడిపి) 2004 లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం)2009 లో మల్లు విక్రమార్క (కాంగ్రెస్)2014 లో మల్లు భట్టి విక్రమార్క (కాంగ్రెస్)2018 లో భట్టి విక్రమార్క (కాంగ్రెస్) ఇప్పుడు వరకు ప్రస్తుతం ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఒకసారి ఎమ్మెల్సీ మరో మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారపక్ష పార్టీ ప్రతిపక్ష హోదాలో ఎమ్మెల్యే బట్టి విక్రమార్క పోటీలతో అధికార పక్ష పార్టీ లింగాల కమల్ రాజు మధ్య పోటీ హోరాహోరీ పోటీ జరుగుతుందని నియోజవర్గ గట్టి పోటీ ఉంటుందని విశ్లేషణ జరుగుతుంది

## తూటికుంట్ల గ్రామపంచాయతీలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు





బోనకల్ ఆగస్టు 12 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తమ న్యాయ బద్ధమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం కుంటు పడడంతో కార్మికులు,సమ్మెకు, దిగడంతో తోపాటు. గ్రామంలోని ఎక్కడ చెత్త అక్కడే ఉండి అపరిశుభ్రత కొట్టొచ్చినట్లు,కనిపిస్తుండడంతో రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోతుండగా వర్షపు నీరు అంతా రోడ్లపైకి చేరడంతో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కార్మికులు సమ్మె పదవ తారీకు విరమించడంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని శనివారం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ, వాటర్ లైన్ తదితర పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. చెత్తను ట్రాక్టర్ ద్వారా బయటికి తరలించడం బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వాటర్ లైన్ లీక్ అయినచోట మరమ్మతులు చేపించడం వంటి కార్యక్రమంలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ సిబ్బంది రంగంలోకి దిగారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వారి యొక్క ఉద్దేశమని గ్రామపంచాయతీ కార్మికులు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ కార్మికులు లేని లోటు గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని గ్రామ పంచాయతీ కార్మికులకు వారు చేపట్టిన సమ్మెలకు మద్దతు తెలిపామని గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతారని నోముల వెంకట నరసింహ తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చందనవెల్లి,ఐతాబాద్,మచ్చన్పల్లి గ్రామాల భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి: కాంగ్రెస్ పార్టీ డిమాండ్



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి,ఐతాబాద్,మచ్చన్పల్లి,గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పేరుతో గతంలో రైతుల నుంచి భూములు తీసుకొని ఇప్పటివరకు వారికి ఎలాంటి నష్టపరిహారం అందించకపోవడంతో.. ఈరోజు ఏఐసీసీ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి . చందనవెల్లి గ్రామ భూ నిర్వాసితులను కలిసి వారికి మద్దతు తెలపడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 ఎన్నికల తర్వాత.. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చందనవెల్లి,ఐతాబాద్, మచ్చన్పల్లి, గ్రామాలలో రైతుల నుంచి భూసేకరణ చేసి ఇప్పటి వరకు వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం చాలా దారణమన్నారు.. రైతులు ఎన్నిసార్లు మండల ఆఫీస్ చుట్టూ,కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగి వారికి మొరపెట్టుకున్న ఇప్పటి వారికి పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.. కేటీఆర్ ఇక్కడ వచ్చి భూ సేకరణ చేసిన భూములలో కంపెనీలు ఓపెన్ చేసి.. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప వారు ఒరిగిందేమీ లేదన్నారు.. వెంటనే భూ నిర్వాసితులను ఆదుకొని వారికి నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని అక్కడ ఉన్న రైతులకి భరోసాని ఇచ్చారు.. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి ఆమె ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి,కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఎ మధుసూదన్ రెడ్డి ,టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ ,టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు భీమ్ భరత్ చేవెళ్ల నియోజకవర్గ నాయకులు సున్నంపు వసంతం టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి డిసిసి మాజీ అధ్యక్షులు వెంకటస్వామి ,షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ గారు,మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మాలి మాణయ్య చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి ,మొయినాబాద్ %ూాజూ% చైర్మన్ చంద్ర రెడ్డి ఎంపీటీసీలు పట్నం రామ్ రెడ్డి ,చెన్నయ్య ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అగ్గి రెడ్డి టిపిసిసి రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు,టిపిసిసి జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజు ,జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం ఉపాధ్యక్షులు కేబుల్ రాజు,కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటా రెడ్డి గారు,రైతు సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు వెంకట్ వెంక రెడ్డి మొయినాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు పెంటయ్య యాదయ్య బాల్ రెడ్డి ,స్వామి ,బిక్షపతి ముదిరాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 12 (ప్రజాపాలన, ప్రతినిధి) : గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కనక యాదవ రావు అధ్యక్షతన లో జిల్లాలోని అన్ని మండల శాఖ గ్రంథాలయాల్లో పనిచేస్తున్న లైబ్రరీయన్స్ లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కనక యాదవ రావు మాట్లాడుతూ లైబ్రేరియన్స్ పాఠకులకు అందుబాటులో ఉంటూ ఉద్యోగ పరంగా మంచి సేవలు అందించడం పట్ల వారిని అభినందించారు. ఇలాగే సేవా భావంతో పనిచేసి ఉద్యోగ పరంగా మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా చైర్మన్ కనక యాదవరావును లైబ్రరీయన్స్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్స్ కె ప్రవీణ,సదానందం, యు వెంకటరమణ చారి, జి సతీ దేవి, రామయ్య, సలీం, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ గా: చేవెళ్ల సర్పంచ్ శైలజ రెడ్డి



చేవెళ్ల ఆగస్టు 12, (ప్రజాపాలన ):రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ గా చేవెళ్ళ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి నియమితులైన సందర్భంగా పిఎసిఎస్ చెర్మెన్ దేవర సమతా వెంకటరెడ్డి చేవేళ్ళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈసందర్భంగా చేవెళ్ళ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. లిఈకార్యక్రమంలో జిల్లాపార్టీ కార్యదర్శులులి లిరెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా గడ్డమీది పెంటయ్య గౌడ్ చేవెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలంపల్లి వీరెందర్ రెడ్డి చేవెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి చేవెళ్ళ %వీూజ% సభ్యుడు గుండాల రాములు పట్టణాధ్యక్షుడు బండారి వెంకటరెడ్డి చేవెళ్ళ ఉప సర్పంచ్ గంగి యాదయ్య టేకులపల్లి శ్రీనివాస్ %ూాజూ% డైరెక్టర్లు పాటి దామోదర్ రెడ్డి పైండ్ల మధుసూదన్ రెడ్డి వార్డుసభ్యులు ఈరమ్మోళ్ల మల్లేష్ అవుసుల శోభ యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్ నాయకులు మల్గారి లాక్ష్మారెడ్డి బెగరి శ్రీనివాస్ బురన్ సురేష్లి పాల్గొన్నారు..

## పదవ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

తాండూర్ ప్రజాపాలన ప్రతినిధి తాండూరు మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న స్వాతి 14 ఏవో మాత్రలు మింగి మృతి చెందింది . ఏదో తెలుసుకునేందుకు పోలీసులు నిమగ్నమయ్యారు. మృతి చెందిన మృతదేవాన్ని తాండూర్ జిల్లా ఆసుపత్రిలో పంచనామ కోసం ఉంచారు. కేసును నమోదు చేసుకొని పోస్టులు దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్య, విమానాస్పదత్యాన్ని పోలీసులు స్థానికులు చర్చించుకుంటున్నారు శనివారం సాయంత్రం ఆసుపత్రిలో అసలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత దేశ స్వాతంత్ర్యంకై ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్: రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్

**ఘనంగా ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు?**

**విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి జంక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం?**

**ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు?**



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 12 ప్రజా పాలన ప్రతినిధి :భారత దేశ స్వాతంత్ర్యవే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి శివకుమార్ అన్నారు. శనివారం నాడు తుర్కా యంజాల్ మున్సిపాలిటీ పరిది లో ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. దానిలో భాగంగా మన్నేగుడ చౌరస్తాలోని ఎఐఎస్ఎఫ్ గద్దె వద్ద AISF జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా AISF రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి శివకుమార్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగురవేసి అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా – పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు– పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశ స్వతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, 2000 సంవత్సరంలో బికాం విద్యార్దులకు బి.ఎడ్ లో అవకాశం ఇవ్వాలని వీరోచిత పోరాటం, హాస్టళ్ళ సమస్యలపై, మండల పరిధిలోని తుర్కాయంజాల్ కేంద్రంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పటుకై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఎంతోమంది రాజకీయవేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. 87 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యావిధానంకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, మీరే గనక అభివృద్ధి చేసింటే ఈ అనుమతి వేటు ఎందుకని ప్రశ్నిచారు. విద్యార్థి సంఘాలతో సహా మీడియాను అనుమతించడం లేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో కనబడుతుందని, రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రభుత్వ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేవని విద్యార్థి సంఘాలు విద్యార్థులు పడే గోసను చూసి మీడియా సహాయంతో కవరేజ్ చేస్తుండడంతో ఎక్కడ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భయపడి విద్యార్థి సంఘాలను లోపలికి రానివ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి ఉద్యమాలను అణచి వెయ్యాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పల్లపు శివ కుమార్, గోవర్ధన్, గండికోట శివ, వివేక్, సంసోన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం నాయకులు అమ్ముకున్న సింగరేణి క్వార్టర్ లను రికవరీ చేయాలి

**బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 12, ప్రజాపాలన : కార్మిక సంఘం నాయకులు అమ్ముకున్న సింగరేణి క్వార్టర్ లను రికవరీ చేయాలని బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి లో వివాదంలో ఉన్న సింగరేణి క్వార్టర్ లలో వాణిజ్య కాంప్లెక్స్ నిర్మించారు అని ఆరోపించారు. సదరు నాయకులు ఏజెన్సీ భూముల్లో రియల్ ఎస్టేట్ చేస్తూ కోట్ల రూపాయలు కొల్లకొడుతున్నరు అని అన్నారు. ఇలాంటి నాయకులకు ముందస్తు తేదీలు వేసి కేటాయించిన క్వార్టర్స్ కు ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎందుకు లేఖలు ఇచ్చారు అని ప్రశ్నించారు.సింగరేణి ఆస్తులను దోచుకున్న కార్మిక సంఘం నాయకున్ని సింగరేణి డిస్మిస్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్వార్టర్ ను కూల్చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న అసలు వ్యక్తిని కాపాడటానికి అతని సోదరుని పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు.వేముల శ్రీనివాస్ ను క్వార్టర్ నుంచి రోడ్డు మీద పడేసిన కనికరించాని ఎమ్మెల్యే అని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిజమైన పేదలకు క్వార్టర్స్ ఇచ్చి కార్మిక సంఘం నాయకులు అమ్ముకున్న క్వార్టర్ లను రికవరీ చేసి సింగరేణి ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు.

## ఈనెల 27న సిఐటియు జిల్లా మహాసభలు

**సిఐటియు నాయకులు మంజం శ్రీనివాస్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు12 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈనెల 27న జిల్లాలోని కాగజ్ నగర్ లోని సంతోష్ ఫంక్షన్ హాల్ లో సిఐటియు ప్రథమ మహాసభలు జరగబోతున్నాయని సిఐటియు నాయకులు ముంజం శ్రీనివాస్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర నాయకులు రమా, మధు, జిల్లా నాయకులు హాజరవుతారని అన్నారు. సిఐటియు మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కొమరం భీమ్ జిల్లాలో భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మిక వర్గం, ఉద్యోగులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యాయులు అల్లూరి లోకేష్, ఓదెలు, జిల్లా కార్యదర్శి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి: కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



మేడిపల్లి, ఆగస్టు 12 (ప్రజాపాలన ప్రతినిధి): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ సూచించారు. ఈ మేరకు డివిజన్లో కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రీన్ సిటీ కాలనీలో నూతన ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు కార్డులో ఉన్న తప్పులను సవరించుకోవాలని,ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. డివిజన్లో ఏర్పాటుచేసిన నూతన ఓటర్ నమోదు కార్యక్రమానికి యువకుల నుండి మంచి స్పందన లభించిందని,అలాగే డివిజన్లోని ప్రజలు కూడా ఓటర్ కార్డులో దొర్లిన తప్పులను సవరించుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును,భారతీయులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి 24వ రోజు పాదయాత్ర





మేడిపల్లి, ఆగస్టు12 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజా సమస్యలపై పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 24వ రోజు హబ్సిగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నెంబర్ వన్ , హరిజన బస్తి, సాయిబాబా టెంపుల్, కాకతీయ నగర్, గాంధీ గిరిజన బస్తీ, మహేశ్వరి నగర్, లక్ష్మీ నగర్, సాయి చిత్ర నగర్, రవీంద్ర నగర్ కాలనీ , బస్తీలలో ప్రాంతలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న రెడ్డి, హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ బివి చారి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి హబ్సిగూడ డివిజన్లో ఉత్సాహంగా జోరుగా హుషారుగా కొనసాగిన నమస్తే ఉప్పల్ ఎమ్మెల్యే పాదయాత్ర జనంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేపట్టిన నమస్తే ఉప్పల్ మీకోసం మీ ఎమ్మెల్యే పాదయాత్ర ప్రారంభించారు. నేరుగా ప్రజలతో మమేకం అవుతూ ప్రజలు సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో పరిష్కారానికి బాటలు వేశారు. పాదయాత్రలో ముఖ్యంగా స్ట్రీట్ నెంబర్ వన్ హరిజన బస్తీలో త్రాగునీరు లో ప్రెషర్ సమస్య, గాంధీ గిరిజన బస్తీలో వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునికరించాలని, అవసరమైన చోట వీధి దీపాలు వేయించాలని, రవీంద్ర నగర్ లోని సిటీ యూనియన్ బ్యాంక్ నుండి జ్ఞాన భారతి స్కూల్ వరకు సిసి రోడ్డు వేయించాలని, మహేష్ నగర్ పార్కు ఫెన్సింగ్ వేయించాలని, రవీంద్ర నగర్ కమ్యూనిటీ హాల్ పై అదనపు అంతస్తు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎమ్మెల్యే సిడిపి నిధుల ద్వారా రూ 11 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పాదయాత్రలో జల మండలి మేనేజర్ ఆసిఫ్ అలీ , హబ్సిగూడ జిహెచ్ఎంసి సాయికిరణ్, ఎలక్ట్రికల్ లైన్మెన్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి , గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, వణంపల్లి గోపాల్ రెడ్డి, గాయం శ్రీధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మనోహర్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అన్నదానం



మధిర ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ ఉసిరిక శ్రీరామ్ ధర్మపత్ని మౌలిక సాయి , పుల్లఖండం చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మావతి, శ్రీమాన్ శివరాజ్ శ్రీనివాసరావు ధర్మపత్ని రాజేశ్వరి, శ్రీమాన్ కీర్తిశేషులు వంగవీటి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు– కోడలు హరివీర కుమార్– జ్యోతి శ్రీమాన్ కీర్తిశేషులు స్వామి సక్కుబాయి జ్ఞాపకార్థం వారి కుమారుడు– కోడలు కీర్తిశేషులు స్వామి సతీష్ – రజిని వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అని అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, కొల్లా రామకృష్ణ,యార్లగడ్డ నరసింహారావు, యార్లగడ్డ రమేష్, తూములూరి ఉపేందర్, శీలం సత్య ప్రసాద్ (సేల్స్ టాక్స్), కేతేపల్లి రాజశేఖర్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ వారోత్సవాలో బాగంగా పశు ఆరోగ్య వైద్య శిబిరాలు



మధిర రూరల్ ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో ఇల్లూరు, మాటూరు గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరాలను గ్రామ సర్పంచులు కోటా రామారావు, శ్రీమతి మేడిశెట్టి లీలావతి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మేడిశెట్టి లీలావతి మాట్లాడుతూ రైతులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిఈ పశు వైద్య శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో వీ ఎల్ ఓ జె వివో వి ఏ ఓ ఎస్ అధికారులు లు రఫీ అహ్మద్, లక్ష్మణ రావు, కొండల రావు, రమేష్, లు భాస్కర్, వెంకటేశ్వర్లు, సాయి చంద్రిక, జాన్ బీ, కరీమూన్, గోపాల మిత్రులు వలరాజు, సురేష్, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



మంచిర్యాల టౌన్, ఆగష్టు 12, ప్రజాపాలన : ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంచిర్యాల జిల్లా కేంద్రం న్యూడెమోక్రసీ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్దార్థ రాంమ్మూర్తి అధ్యక్షతన పలు ప్రజా కుల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడుల పై కోటపల్లి మండలం శంకరాపూర్ గ్రామంలో జరిగిన సంఘటన పై చర్చించారు నేతకాని కులానికి చెందిన దుర్గం బాపు పైన అహంకారంతో రాంరెడ్డి చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఎస్ సి ఎస్ టి ల పైన జరుగుతున్న దాడులలో ఫిర్యాదు చేసిన వెనువెంటనే నిర్దారణ చేసి అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి పోలీసులు అధికారులు రక్షణగా ఉండి మనో ధైర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డే ను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ రాష్ట్ర యువజన నాయకులు అనపర్తి యువరాజ్ సి పి ఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు మోహన్ మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ సి పి ఐ ఎం ఎల్ లాల్ కుమార్ మాల మహానాడు జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్ కనుక రాజు అసంపెల్లి శ్రీనివాస్ దుర్గం రవి జాడి ఏసయ్యా ప్రకాశ్ ప్రేమ్ కుమార్ రత్నం తిరుపతి మురపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరాబు శ్రీనివాసరావుకు నివాళులర్పించిన గోపిగౌడ్..



తల్లాడ, ఆగస్టు 12 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సరాబు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ శనివారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, రసమయి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల గోపి గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు కుమారుడు మణికంఠను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో తల్లాడ మాజీ ఉపసర్పంచ్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు, నారపోగు ప్రసాదు, కుటుంబ సభ్యులు అన్నారు.

# పెట్రోల్ బంక్‌ల వద్ద సెల్‌ఫోన్ ఉపయోగించకండి





హైదరాబాద్ 12 ఆగస్టు ప్రజాపాలన: పెట్రోల్ బంక్ లో వద్ద అశ్రద్ధ వహిస్తే అనర్థాలు అధికమవుతాయి. పెట్రోల్ బంక్ ల వద్ద ఫోన్ ఉపయోగించడం మానుకోండి అని పదే పదే చెప్పిన కొందరు సిబ్బంది పాటించరు. చిట్కాలతో పెట్రోల్ పంపుల వద్ద మిమ్మల్ని మరియు మీ కారును సురక్షితంగా ఉంచండి!ఇంజిన్ ఆఫ్ చేయండి. పిల్లలను దూరంగా ఉంచండి. లైటర్ వాడకాన్ని నివారించండి. పెట్రోల్ బంకు ఆవరణలో పొగ త్రాగవద్దు. ఫోన్ ఉపయోగించడం మానుకోండి. ఇంధన ట్యాంక్ తెరిచి ఉంచవద్దు. కారు లోపల అదనపు ఇంధనాన్ని ఉంచడం మానుకోండి. అదనపు చిట్కాలు. వాహనదారులారా జాగ్రత్త.. పెట్రోల్,డీజిల్ని నింపుకునేందుకు వెళ్తే వీటిని మర్చిపోవద్దుబైక్, కారుతో బంకుల్లో పెట్రోల్, డీజిల్ నింపుకునేందుకు వెళ్లే వాహనదారులారా జాగ్రత్త. ఇంధనం నింపుకునేటప్పుడు మీరు అప్రమత్తంగా ఉండండి. లేదంటే ఈవిధంగా మోసపోతారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుకు వెళ్లినప్పటుడు వాహనదారులు కారులోంచి కిందకు దిగరు. అదే మీరు చేస్తున్న పెద్ద తప్పు అని మర్చిపోకండి. చాలా పెట్రోల్ బంకుల్లో వాహనదారులు కిందకు దిగకపోవడం వల్లే ట్యాంక్ ఫుల్ చేస్తామనే పేరుతో వెహికల్ ఓనర్‌ని ఫూల్స్‌ని చేస్తున్నారు. పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బంది కనికట్టుతో చేసే మోసాన్ని మీరే పసిగట్టాల్సిన అవసరం ఉంది. అది ఎలాగంటే కొన్ని పద్దతులు ఉన్నాయి. వాటిని వాహనదారులు కార్లు, బైకుల్లో పెట్రోల్ , డీజిల్ నింపుకునేటప్పుడు తప్పని సరిగా పాటిస్తే సరిపోతుంది. ఏదో మోసం జరుగుతుందని మీరు అధికారులకు ఫిర్యాదు చేసినంత మాత్రాన వాళ్లకు కూడ తెలియకుండా కనికట్టు చేయగల సమర్థులు కొన్ని పెట్రోల్ బంకుల్లో పనిచేస్తూ ఉంటారు. కారు లేదా బైక్‌లో పెట్రోల్ లేదా డీజిల్ నింపుకునేటప్పుడు ముఖ్యంగా వాహనదారుడు వాహనం దిగి ఆయిల్ నింపే దగ్గర మీటర్ రీడింగ్‌ని జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. ఇంకో విషయం ఏమిటంటే ఎక్కువ మంది వాహనదారులు రౌండ్ ఫిగర్‌గా 100,200,500 రూపాయల ఇంధనం నింపమని చెబుతారు. చాలా సార్లు పెట్రోల్ బంక్ యజమానులు రీడింగ్ మెషిన్‌ని రౌండ్‌ఫిగర్‌ని సరిచేసి వాళ్లకు అనుకూలంగా పెట్టుకుంటారు. ఇలా చేయడం వల్ల తెలియకుండానే వాహనదారుడు మోసపోయే అవకాశం ఉందని గ్రహించాలి. అలాగే కారు లేదా బైక్‌ని పూర్తిగా ట్యాంక్ ఫుల్ చేయించే సమయంలో పైన మూత పెట్టే వరకు రౌండ్ ఫిగర్ నుంచి ఇంధనం నింపుకోవడం వల్ల కనీసం 10 లేదా 20రూపాయలు తక్కువ వస్తుంది. అదే లీటర్ల కొలతలో నింపుకుంటే మంచిది. ఇలా చేయడానికి మీ దగ్గర చిల్లర లేకపోయిన పర్వాలేదు ఆన్‌లైన్ పేమెంట్స్ లేదంటే కార్డుల రూపంలో చెల్లించడం మంచిది. చాలా పెట్రోల్ బంకులు అన్ని వాహనదారుల్ని ఇలాగే మోసం చేస్తాయనే గ్యారెంటీ లేదు. కాని చాలా వరకు మోసం చేసే అవకాశం ఉంది. చాలా రాష్ట్రాల్లో ఇలాంటి మోసాలు వెలుగులోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ పెద్ద మొత్తంలో నింపుకునే వాళ్లు ఖచ్చితంగా డిజిటల్ మీటర్ ఉన్నచోట పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం మంచిదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్న మాట. చమురు నింపేటప్పుడు పెట్రోల్ పంప్ మెషిన్ మీటర్ జీరోకి సెట్ చేసి ఉందో లేదో చూసుకోండి. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే వాహనదారులు కారులు, లేదా బైక్‌లను పూర్తిగా కాళీ కాకుండా చూసుకోవాలి. పూర్తిగా కాళీ ఉండటం వల్లే అందులోకి గాలి చేరుతుంది. అప్పుడు పెట్రోల్ నింపే సమయంలో గాలి కారణంగా కొంత ఇంధనం లోపలికి పోదు. ఫలితంగా వాహనదారుడికే నష్టం. రాష్ట్రాల్లో పెట్రోల్ బంకుల్లో ఉన్న చాలా పాత కాలానికి చెందినవే కాబట్టి ..వాటిలో మీటర్ రీడింగ్ తారుమారు చేసే అవకాశం బంకు యజమానులకు ఎక్కువగా ఉంటుంది. పెట్రోలు బంకులో ప్రమాదానికి గురైన కేసులు. పెట్రోల్ బంక్ వద్ద భద్రతా చిట్కాలు. ఇంజిన్ ఆఫ్ చేయండి. మీ మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. ధూమపానం చేయవద్దు లేదా లైటర్/మ్యాచ్ ఉపయోగించవద్దు. దొంగతనం సంభావ్యత గురించి జాగ్రత్త వహించండి.

## మేఘా వైద్య శిబిరం కరపత్రాల విడుదల



దండేపల్లి, ఆగస్టు 12, ప్రజాపాలన: మాంచిర్యాల పట్టణం లోని శ్రీ హర్ష విద్య సంస్థల అధినేత పల్లె భూమేష్ , మేడి లైఫ్ హాస్పిటల్ మంచిర్యాల ఆధ్వర్యంలో ఈ నేల 13, ఆదివారం రోజున పట్టణం లోని శ్రీ హర్ష డిగ్రీ కాలేజీ యందు నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపు కు సంబంధించిన కరపత్రాలను శనివారం దండేపల్లి మండలం లోని తాల్లపేట లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ మర్కెట్ కమిటీ చెర్మేన్ పల్లె భూమెష్, ఆకుల రాజేందర్ , ఇప్ప రమెష్ , జనర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మేఘా వైద్య శిబిరం లో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. కస్తూరి శ్రీధర్ గారి సహకారం తో హైదరాబాద్ కిమ్స్ , సన్షైన్ హాస్పిటల్ వైద్య నిపుణులు పాల్గొని పరిక్షలకు జరిపి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 06గంటలవరకు వైద్య శిబిరం కొనసాగుతుందని ఈ అవకాశాన్ని పేద, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు వినియో గించుకోవాలని పేర్కొన్నారు.

## ముస్లిం మైనార్టీ రుణాలు పారదర్శకంగా జరగాలి..

**ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా..**

తల్లాడ, ఆగష్టు 12 (ప్రజాపాలన న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టిన రుణాలను పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ముస్లిం, మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన రుణాల్లో రాజకీయ నాయకుల



చొరవతో ఎంపిక చేశారని, ఈసారి అలా కాకుండా అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విధంగా చూడాలని కోరారు. ఇప్పటికే దళిత బంధు, బీసీ బందు లబ్ధిదారులను ఎంపిక చేశారని, మైనార్టీ రుణాల ప్రక్రియ కూడా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ లబ్ధిదారులు ఈ ప్రక్రియ ఎంపిక కోసం ఎదురుచూస్తున్నారని, తక్షణమే లబ్ధిదారులు గుర్తించాలన్నారు.

## సాగర్ కాలవను తలపిస్తున్న బోనకల్ ఫ్లైఓవర్ రహదారి

**ఆర్ అండ్ బి డ్రైనేజీని అధికారులు చర్యలు చేపట్టి వరద నీటిని డ్రైనేజీలో పోయే విధంగా చూడాలి**



బోనకల్: మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న ఆర్ అండ్ బి రహదారి సాగర్ కాలువను తలపిస్తుంది. శనివారం ఏకధాటిగా 2 గంటల పాటు కురిసిన భారీ వర్షానికి ఫ్లైఓవర్ పక్కన ఆర్ అండ్ బి రోడ్డు జలమయమైంది. ఏకధాటిగా ఒక రోజంతా వర్షం కురిస్తే బోనకల్ ఫ్లై ఓవర్ రోడ్డు పరిస్థితి ఏమంటూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు అంతా రోడ్డుపైకి ప్రవహిస్తుంది. డ్రైనేజీ చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో పొలాల్లో నుంచి వచ్చే వరద నీరు డ్రైనేజీలోకి పోకుండా రోడ్డుపైకి ఎక్కి భారీగా వరదబారుతూ సాగర్ కాలవను తలపిస్తూ వరదమయంతో సుమారు మోకాళ్ళ లోతు వరదతో రోడ్డు మునిగిపోయింది. వాహనాల రాకపోకలకు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షపు నీటి వల్ల వరదలో కొట్టుకు వచ్చే పాములు ఈ రోడ్డుపైకి రావడంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అయినా సరే అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు అంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే బడ్డీ కొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు ఈ వరద వల్ల భయపడుతూ వ్యాపారం సాగిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారా లేరా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రమై ఉండి కూడా ఏమిటి ఈ గోస అంటూ ప్రజలలో చర్చనీయంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే ఈ వరద నీటికి గృహ వినియోగదారులు, వ్యాపారులు భయపడుతూ ఉండాల్సిందే. ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఆర్ అండ్ బి డ్రైనేజ్ మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కోర్టు బిల్డింగ్ ను న్యాయమూర్తుల నివాస గృహములను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



మధిర ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి పట్టణము నందు ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జగజ్జీవన్ కుమార్ శిథిలావస్థలో ఉన్నటువంటి కోర్టు బిల్డింగులను మరియు న్యాయమూర్తి నివాస గృహమును పరిశీలించి అదేవిదంగా క్రొత్తగా నిర్మింపబోయే ప్లాన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్టా. పూర్ణచంద్ర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజడ్ల పుల్లారావు వైస్ ప్రెసిడెంట్ నెల్లూరి రవి కుమార్ సెక్రటరీ చావాలి రామరాజు,సీనియర్ న్యాయవాదులు మోహన్ దాస్, నంబూరి. జనార్ధన్ పల్లపోతుల కృష్ణారావు, సతీష్, విజయ్ కుమార్ ఆర్%ండ% బి జె.ఈ రాజేష్ పెనుబల్లి ఆర్%ండ% బి డి.ఈ శంకర్ రావు,ట్రైనీ ఐ.పి.ఎస్ ఆఫీసర్ అవినాష్ కుమార్ టౌన్ ఎస్ ఐ రాజేష్,జిల్లా కోర్ట్ నాజర్ రాధే శ్యామ్, కర్లపూడి శ్రీనాధ్ మధిర కోర్ట్ సూపరింటెండెంట్ వెంకన్న,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీరు పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కార్పొరేటర్



వేడివల్లి, ఆగస్టు12 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ ప్రగతి నగర్లో ఓఆర్ఆర్ ఫేస్ 2 త్రాగునీరు పైపులైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్,బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, డప్పు గిరిబాబు, కంచర్ల సోమిరెడ్డి, జెసిబి రాజు, ప్రగతి నగర్ అధ్యక్షుడు బొబ్బల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు బి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, మురళి, రానా ప్రతాప్, బిజెపి నాయకులు పడిగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిత్తయ్యకి నివాళి



ఇబ్రహీంపట్న ఆగస్టు తేదీ 12 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు కావలి చిత్తయ్య అనారోగ్యంతో మరణించారు దీనికి పోల్కంపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సంద్భంగా సిఐటియు మండల నాయకులు చెరుకూరి నరసింహ మాట్లాడుతు చిత్తయ్య మరణం భవన నిర్మాణ కార్మిక సంఘనికి తీరని లోటని పేర్కొన్నారు. అయన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముద్దుండి పనిచేసేవారాని గుర్తుచేశారు. వారి కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బతెం బిక్షపతి,కావాలి బాలరాజు, సహాకాయ కార్యదర్శులు పంది ధనేశ్వర్,కావలి నరసింహ,కమిటీ సభ్యులు పూల శీను,కొమ్మిడినర్సింహారెడ్డి,రాము,గూడెం దానయ్య,నీరుడు నరసింహ,కావాలి కృష్ణ, వడ్డేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఎల్ గ్రామంలో పుంజుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ

**వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**



బోనకల్, ఆగస్టు12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో బీఆర్ఎస్, పార్టీ పుంజుకుంటుంది. గ్రామ అధ్యక్షుడు ముత్తారపు వెంకటి,మధిర ఏఎంసి డైరెక్టర్ కంచర్ల బాబు, సమక్షంలో శనివారం కుక్కల రమేష్, కంచర్ల బాబు, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల బాబు,వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అనంతరం కంచర్ల బాబు మాట్లాడుతూ. రైతుబంధు,దళితబంధు, వ్యవసాయానికి 24గంటల విద్యుత్, మిషన్ భగీరథ, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఆసరా పింఛను, కంటి వెలుగు,అనేక పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని, టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మరల ముచ్చట గా మూడవసారి కూడా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని తెలియజేశారు. ఈసారి మధిర గడ్డలో మాయ మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మోసం చేసే వారిని నమ్మరని అనునిత్యం ప్రజా సమస్యలకు వెన్నుదన్నుగా ఉంటూ ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి లింగాల కమలన్న అని, ఇప్పటికే మధిర నియోజకవర్గంలో ప్రజలు మోసపోయారని, ఇక మాయ మాటలు నమ్మే రోజులు లేవని,మళ్లీ మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందని,గోవిందపురం ఎల్ గ్రామంలో బీఆర్ఎస్, పార్టీని బలోపేతం చేస్తామని, పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని,పని చేసిన వారికి ఫలితం ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముత్తారపు తిరుమలి, కుక్కల బూషి, కుక్కల ఏసు, కుక్కల పుల్లయ్య, జెట్టెం వీరబాబు,మందా మదర్, ఆదూరి రాధాకృష్ణ, ఆదూరి కృష్ణ, ఆదూరి రమేష్, కోట జకరయ్య, ఏసుపోగు సురేష్, బంక వెంకట్, అద్దంకి రవి, ముత్తారపు బుజ్జిబాబు,తాటికొండ కాంతారావు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక రాజకీయ జోక్యం లేకుండా అదికార్లు నిష్పక్షపాతంగా గుర్తించాలి




ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 12 ప్రజా పాలన ప్రతినిధి : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య పుష్ప మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ దళిత బంధు తో సహా అధికారుల జోక్యం లేకుండా ఎంపిక జరుగు తుండడం వలన నిజమైన హర్హులకు నష్టం జరుగుతుంది. గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల లిస్టులు ఇప్పటికే గ్రామాలలో అధికారుల జోక్యం లేకుండానే వారి రాజకీయ పార్టీ కి అనుకూలమైన వారి పేర్లు ఫైనల్ అయినట్టుగా చర్చ జరుగుతుంది కాబట్టి అధికారులు జోక్యం చేసుకొని ఈ పథకంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలి అప్పుడే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. 1. దరఖాస్తులు ఈరోజు తో గడువు ముగుస్తున్నందున కులము ఆదాయము ఇతర సర్టిఫికెట్స్ లేక చాలా మంది దరఖాస్తులు చేసుకోలేదు కాబట్టి దరఖాస్తులు చేసుకోవడానికి టైం పొడిగించాలని 2లి దరఖాస్తు చేసుకున్న వారికి రిసిప్ట్ ఇవ్వడం లేదు కాబట్టి ప్రతి దరఖాస్తు దారుని పేరు ఎంట్రీ చేయాలి3లి గ్రామాల వారీగా ధరకాస్తులు ఎన్నివచ్చాయో పేర్లతోసహ ప్రతి గ్రామపంచాయతీ ఆఫీసులో లో లిస్టులు పెట్టాలినిష్పక్షపాతంగా లబ్ధిదారులు ఎంపిక జరగకపోతే వ్యవసాయకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.

## "దేవర" విషయంలో అతడిపై భారీ హైప్.!



ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు భారీ హంగులతో తెరకెక్కిస్తుండగా ఈ చిత్రంలో హైప్ ఎక్కించే ఎన్నో క్రేజీ అంశాల్లో ఇప్పుడు అంతకంతకు ఎగ్జైట్ అవుతున్న మరో ఇంట్రెస్టింగ్ అంశం ఏదన్నా ఉంది అంటే అది ఈ సినిమా మ్యూజిక్ విషయంలో అని చెప్పాలి. ఈ చిత్రానికి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ సంగీతం అందిస్తుండగా తాను రీసెంట్ గా చేసిన "జైలర్" చూసిన తర్వాత తాను నెక్స్ట్ చేస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ "దేవర" పై అందరి కళ్ళు పడ్డాయి. అంతే కాకుండా ఇప్పటికే మోషన్ పోస్టర్ టీజర్ కి ఇచ్చిన మ్యూజిక్ పెద్ద హిట్ అయ్యింది. వీటితో ఫుల్ లెంగ్త్ సినిమాలో అనిరుద్ మ్యూజిక్ ఎన్టీఆర్ కి ఏ రేంజ్ లో ఇస్తాడో అనేది ఆసక్తిగా మారింది.

## తారక్ "దేవర" పై లేటెస్ట్ అప్డేట్.!




గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి దర్శకుడు కొరటాల శివ తారక్ కోసం ఓ సెన్సేషనల్ సబ్జెక్టు ని రెడీ చేయగా ఇది హాలీవుడ్ లెవెల్ హంగులతో భారీ లెవెల్లో తెరకెక్కుతుంది. దీనితో క్రేజీ హైప్ ని నెలకొల్పుకున్నా ఈ చిత్రంపై లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ప్రస్తుతం అయితే మేకర్స్ సినిమా పాటలు వర్క్ లో బిజీగా ఉన్నట్టుగా తెలిపారు. ప్రముఖ సాహిత్య రచయిత రామజోగయ్య శాస్త్రి ఈ చిత్రానికి ఇప్పుడు సాంగ్ వర్క్ ని స్టార్ట్ చేసినట్టుగా తాను తెలుపగా మేకర్స్ కూడా దీనిని కన్ఫర్మ్ చేశారు. దీనితో దేవర నుంచి ఓ పవర్ ఫుల్ ఆల్బమ్ ని సంగీత దర్శకుడు అనిరుద్ నుంచి అయితే అంతా ఆశిస్తున్నారు. ఇక ఏఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.

## రవితేజ 'టైగర్'.. అసలు వేటకు డేట్ ఫిక్స్




మాస్ మహారాజ్ రవితేజ హీరోగా వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా టైగర్ నాగేశ్వరరావు. స్టువర్టుపురం దొంగగా ప్రసిద్ధి చెందిన టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ లా ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. దసరాకి ఈ మూవీ ప్రేక్షకుల ముందుకి రావడానికి సిద్ధమవుతోంది. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై భారీబడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రియల్ లైఫ్ సంఘటనలకి సినిమాటిక్ టచ్ ఇస్తూ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడిక్ మూవీగా ఈ చిత్రాలన్నీ తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ ప్రేక్షకుల ముందుకి వచ్చింది. తాజాగా మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ ని చిత్ర యూనిట్ ఎనౌన్స్ చేసింది. ఆగష్టు 17న టైగర్ నాగేశ్వరరావు టీజర్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటరెస్టింగ్ పోస్టర్ తో టీజర్ డేట్ అనౌన్స్ చేశారు. టైగర్ నాగేశ్వర రావు గెటప్ లో రవితేజ లెదర్ బెల్టు చెప్పులు వేసుకొని ఉన్న ఈ స్టిల్ మాస్ రాజా అభిమానులని ఆకట్టుకుంటుంది. నుపుర్ సనన్ ఈ చిత్రంతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. గాయత్రీ భరద్వాజ్ మరో హీరోయిన్ గా నటిస్తోంది. తమిళ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ మూవీగా పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. రావణాసుర ఫ్లాప్ తర్వాత రవితేజ నుంచి ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకి రాబోతున్న మూడో సినిమాగా టైగర్ నాగేశ్వరరావు నిలవనుంది. మరి ఈ మూవీ దసరా బరిలో ప్రేక్షకులని ఏ మేరకు అలరిస్తుందనేది చూడాలి. ఇక రవితేజ కూడా టైగర్ నాగేశ్వరరావు చిత్రంపై చాలా ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకున్నారు. ఆయన కెరియర్ లో కంప్లీట్ డిఫరెంట్ జోనర్ లో చేస్తోన్న బయోపిక్ మూవీ ఇదే కావడం విశేషం. ఈ మూవీ సూపర్ హిట్ అయితే మరిన్ని రియల్ లైఫ్ స్టోరీస్ ప్రేక్షకుల ముందుకి వచ్చే అవకాశం ఉంటుంది.

## ఆ నిర్మాత ఓపెన్ గా అడగలేకపోతున్నారా?



ఇండస్ట్రీలో అతనో పేరున్న నిర్మాత. తమ నిర్మాణ సంస్థ ద్వారా ఎంతో మంది దర్శకుల్ని పరిచయం చేసారు. ఆ తర్వాత వాళ్లంతా అగ్ర దర్శకులుగానూ ఎదిగారు. ఇలా నటులు..సాంకేతిక నిపుణులు ఎంతో మందికి ఆ సంస్థ..నిర్మాత ఎదుగుదలలో దోహద పడ్డారు. మరి ఇలా ఎదిగిన వారంతా ఆ నిర్మాతకు అండగా ఉంటారా? అంటే అది అందరికీ సాధ్యమయ్యేది కాదు. కొందరు మాత్రమే అవకాశాలు ఇచ్చిన వారిని గుర్తు పెట్టుకుంటారు. ఈ విషయం ఓ సందర్భంలో స్వయంగా ఆ నిర్మాతే అన్నారు. అసలు వేటకు డేట్ ఫిక్స్ ఇలా ఇండస్ట్రీలో రకరకాల అనుభవాలు సంపాదించారు. ఇంత అనుభవం ఉన్న చిన్న కుమారుడి విషయంలో మాత్రం ఆ అనుభవం ఏమాత్రం పనిచేయడం లేదు. తనయుడిని పెద్ద స్టార్ చేయాలని చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నా ఇప్పటికీ ఫలించలేదు. ఇప్పటికే ఆ సంస్థలో కొన్ని సినిమాలు చేసాడు. ఆ సంస్థలో పనిచేసిన కొత్త దర్శకులంతా పాన్ ఇండియా దర్శకులు కూడా అయ్యారు. కానీ తనయుడు కెరీర్ మాత్రం ముందడుగు పడలేదు. ఆరంభంలో తండ్రి కాస్త ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పుడా పరిస్థితి కనిపించలేదు. సినిమా చేయండని నోరు తెరిచి అడగాలంటే వొహమాటం అడ్డొస్తుంది. వాస్తవానికి ఆయన ఓపెన్ గా అడిగితే కాదనరు. కానీ వాళ్ల ఇబ్బందుల్ని కూడా గుర్తించి సదరు నిర్మాత కుమారుడితో సినిమా చేయండ ని అడగలేక పోతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తనయుడు ఇతర భాషలపై కూడా ఫోకస్ చేస్తున్నట్లు తెలిసింది. ఖాళీగా ఉండటం కంటే ఏదో భాషలో సినిమా చేస్తే అదో రకమైన అనుభంగా భావించి ఇతర భాషలపైనా దృష్టి పెడుతున్నట్లు తెలిసింది. తండ్రి ఇబ్బందిని కూడా తనయుడు గుర్తించి ఇకపై ఒత్తిడి కూడా తీసుకురాకూడదని నిర్ణయించుకున్నాడుట. ఇప్పటివరకూ నాయన ఇచ్చి పేరు ప్రఖ్యాతలు చాలు. ఇంకా ఆయన్ని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని భావించి ఇకపై ఏ విషయం వప్పా వద్దకు తీసుకెళ్లకూడదని నిర్ణయించుకున్నాడుట. ఇది మంచి నిర్ణయమే. స్వతంత్రంగా పైకి ఎదగాలనుకోవడం గొప్ప విషయం. పరిశ్రమ కూడా అలాంటి వాళ్లనే గుర్తిస్తుంది. విమర్శలకు ఇలాంటి నిర్ణయాలు ఫుల్ స్టాప్ పెడుతుంటాయి.

## 'భోళాశంకర్'.. 20 ఏళ్ల కింద రావాల్సిందేమో



దశాబ్దాల పాటు నుంచి టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో అగ్రహీరోగా రాణిస్తున్నారు మెగాస్టార్ చిరంజీవి. అయితే సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆయన అందుకున్న అతిపెద్ద బిగ్గెస్ట్ డిజాస్టర్ మూవీ 'ఆచార్య'. దీని తర్వాత మళ్లీ ఆ రేంజ్‌లో తాజాగా విడుదలైన 'భోళా శంకర్' అందుకుంది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఈ సినిమాపైనే ట్రోల్స్ కనపడుతున్నాయి. నెటిజన్లు, సినీ ప్రియులు ఓ రేంజ్‌లో ఆటాడేసుకుంటున్నారు. అసలు సినిమాలోని సీన్స్ మెగాస్టార్ రేంజ్‌కు తగ్గట్టు లేవని.. అంత క్రింజీగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. జబర్దస్త్ బ్యాచ్ కామెండీ, యాంకర్ శ్రీముఖి నడుము సీన్ అంతా బోల్తా కొట్టాయని ఏవీ సెట్ కాలేదని కామెంట్స్ చేస్తున్నారు. మీమర్స్ అయితే సినిమాలను సన్నివేశాలను రకరకాలుగా మీమ్స్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ఫుల్ ట్రోల్ చేస్తున్నారు. కొంతమంది మాత్రం సినిమా అవుట్ డేటెడ్‌గా ఉందని అంటుంటే.. భారీ సంఖ్యలో అభిమానులు, సినీ ప్రియులు మాత్రం ఈ చిత్రం ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం రావాల్సిన సినిమా అని అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాకు మణిశర్మ అందించిన మ్యూజిక్, చిరు వేసిన డ్యాన్స్ స్టెప్పులు చూస్తుంటే.. 1990ల కాలంలో ఈ చిత్రం వచ్చి ఉంటే ఈ సినిమా హిట్ అయ్యేదని చెబుతున్నారు. చిరు స్థాయిలో క్రేజ్ ఉన్న సూపర్ స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్ తమ వయసుకు తగ్గట్టు పాత్రలు, కథలు చేస్తుంటే.. మెగాస్టార్ మాత్రం ఇంకా రోటీన్ కథలు, అదే పాత్ర డ్యాన్స్ స్టైల్, హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా చిరు డ్యాన్స్, రొమాన్స్ చేయడం ఆపేయాలని సూచిస్తున్నారు. ఒకవేళ రాబోయే సినిమాల్లో చిరు డ్యాన్స్ వేయాలనుకుంటే సొంతంగా లేదా శేఖర్ మాస్టర్‌ను కాకుండా ఇతర కొత్త డ్యాన్స్ కొరియోగ్రాఫర్లను నియమించుకుని స్టెప్పువేయాలని అంటున్నారు. అలానే ఈ చిత్రాన్ని ఒరిజనల్ వెర్షన్ వేదాళం సినిమాతోనూ పోలుస్తున్నారు. ఈ మాతృక చిత్రంలో కూడా ఆశించదగ్గ ఎలిమెంట్స్ ఏమీ లేనప్పటికీ.. అనిరూధ్ మ్యూజిక్-అజిత్ నటనతో సినిమా బాగా ఆడిందని చెబుతున్నారు. కానీ భోళాశంకర్ విషయానికొస్తే.. కనీసం చిరు యాక్టింగ్, మ్యూజిక్ కూడా ఏమీ కనపడలేదని ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్‌గా ఏ సినీ అభిమాని, మెగా ఫ్యాన్ అడగకుండానే.. వేదాళం సినిమాను రీమేక్ చేయాల్సిన అంత అవసరం ఏం వచ్చిందని అడుగుతున్నారు.

## అనుకున్నట్టే "గదర్ 2" కి భారీ ఓపెనింగ్స్.!




బాలీవుడ్ సినిమా దగ్గర లేటెస్ట్ గా వచ్చిన పలు మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో స్టార్ హీరో సన్నీ డియోల్ నటించిన సాలిడ్ ప్రాజెక్ట్ "గదర్ 2" కూడా ఒకటి. మరి రెండు దశాబ్దాల కితం వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం "గదర్" కి ఇది సీక్వెల్ గా వచ్చిన ఈ చిత్రం విషయంలో ట్రేడ్ విశ్లేషకులు ఓన్లీ హిందీ బెల్ట్ నుంచే రికార్డు ఓపెనింగ్స్ డెఫినెట్ గా వస్తాయని భావించారు. మరి ఈ ఏడాదికి పెద్ద హిట్ అయినటువంటి "పఠాన్" తర్వాత ఈ చిత్రం అనుకున్నట్టుగానే రికార్డు ఓపెనింగ్స్ నమోదు చేసింది. మరి నార్త్ లో ఈ చిత్రం డే 1 కి ఏకంగా 40.10 కోట్ల గ్రాస్ ని అందుకున్నట్టుగా తెలిపారు. దీనితో "గదర్" తో మళ్ళీ మేకర్స్ హిస్టరీ క్రియేట్ చేయనున్నారు అని చెప్పాలి. ఇక ఈ వీకెండ్ సహా నెక్స్ట్ వీక్ లో ఆగస్ట్ 15 హాలిడేకి మరింత స్థాయిలో వసూళ్ళని ఈ చిత్రం భారీ మార్జిన్ తో సెట్ చేస్తుంది అని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెప్తున్నాయి. దీనితో అయితే మళ్ళీ చాలా కాలం తర్వాత బాలీవుడ్ లో బిగ్గెస్ట్ హిట్ వచ్చింది అని చెప్పాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989